

1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | ఆదివారం | నవంబర్ 05,2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ- వనపర్తి

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం పెబ్బేరు మండలంలోని కంచిరావు పల్లి పిఎస్. సంఖ్య 188, 189, 190, కంబాల్పూర్ గ్రామంలో పిఎస్. సంఖ్య 237, 238, జడ్పి హైస్కూల్ శ్రీరంగాపూర్ లో పీఎస్. సంఖ్య 239, 240, వెంకటాపూర్ గ్రామంలో పీఎస్. సంఖ్య 230, 231, చెలిమిల్లలో పీఎస్.సంఖ్య 234, 235, 236, పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.ఎస్.సంఖ్య 204, 206 మొత్తం 14 పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ స్టేషన్‌కు అవసరమైన మౌలిక వసతులు పరిశీలించి అవసరమైన చోట వసతుల కల్పన పై సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం, విద్యా ప్రమాణాలుతనిఖీ చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలు కలెక్టర్ వెంట ఉన్నారు.

రెండవ సెట్టు నామినేషన్‌తో 'ప్రేమలత పల్లయ్య'

నవతెలంగాణ-అలంపూర్

అలంపూర్ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా కే.ప్రేమలత కురువపల్లయ్య రెండో సెట్టు నామినేషన్ వేశారు.నామినేషన్ పత్రాలను అలంపూర్ రిటర్నింగ్ కార్యాలయం ఎన్నికల ఆర్ఓ చంద్రకళకు శనివారం అందజేశారు.బీఆర్ఎస్ బీఫారం గడువులోపు లోపు అందజేయాలని ఆర్ఓ వారికి సూచి ంచారు. ఎస్సీ కేటగిరీలో నామినేషన్ వేశారన్నారు. 5వేల రూపాయలను ఆర్ఓ దగ్గర జమచేయడం జరిగిందన్నారు. వారికి రశీదు ఇచ్చినట్లు ఆర్ఓ చంద్రకళ తెలిపారు. మరో ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులతో, వివిధ పార్టీల పేరుతో 5 దరఖాస్తు ఫారాలను తీసుకు వెళ్లినట్లు తెలిపారు.



ప్రచార ఖర్చులు పక్కాగా జమచేయించాలి

- నిజానిజాలు పరిశీలించాలి
- ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,
- మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ



నవతెలంగాణ-కందనూలు

తమ విధులను సక్రమంగా నిర్వహించాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ వ్యయ పరిశీలకులు బెరారాం చౌదరి ఆదేశించారు.శనివారం ఉదయం ఐడీఓసీ ప్రజావాణి హాల్లో జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్ కుమార్‌తో కలిసి ఎస్ఎస్‌టి,ఫ్లయింగ్ స్క్వాడ్, యంసి యంసి.సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు నిర్వహించే అన్ని సభలు, సమావేశాలను ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వెంట ఉండి పరిశీలించాలని, వీడియోలు తీసి ప్రచారానికి అయిన ఖర్చులు పక్కాగా అభ్యర్థి ఖాతాలో జమ చేయించాలని ఆదేశించారు. ఫిర్యాదులు ఇక్కడి నుండి ఎవరు చేసిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అక్కడికి చేరుకొని నిజానిజాలు పరిశీలించాలని సూచించారు. డబ్బులు, మద్యం, వస్తు రూపేణ ఇస్తు ఓటర్లను ప్రలోభ పెడుతుంటారు వాటి గురించి సమాచారం తెలుసుకోవడం, ఫిర్యాదులు వస్తె వెంటనే స్పందించే విధంగా ఉండాలన్నారు. సర్వైకల్ స్టాటస్టికల్ బృందాలు కేవలము మామూలు వాహనాలనే కాకుండా కంటైనర్లను బస్సులను సైతం పరిశీలించాలని సూచించారు.ఎక్కడైనా అణువంత అనుమానం వచ్చిన కచ్చితంగా వాటిని పరిశీలించాలని ఆదేశించారు. కంటైనర్లలో భారీగా వస్తువులు రవాణా అవుతుంటాయని, అవి ఎక్కడికి వెళుతున్నాయి ఎవరు తెప్పిస్తారు అనేది పక్కాగా సమాచారం తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రలోభాలకు సంబంధించిన వస్తువులు ఉండే అవకాశాలు ఉంటాయని తెలిపారు. కంటేనర్లలో వస్తువులు జిల్లాకు వస్తె జి.ఎస్టీ, ఎస్.ఎస్.టి వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. 20 నుండి 30 మంది కలిసి ఎక్కడైనా ప్రచారం చేస్తున్నట్లు కనిపిస్తే వెంటనే వారిని వీడియో తీసి, ప్రచారానికి సంబంధించి ముందస్తు రిటర్నింగ్ అధికారి అనుమతి ఉందా అని పరిశీలించాలన్నారు. లేని పక్షంలో ఎఫ్. ఐ.ఆర్ బుక్ చేయాలని సూచించారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున 5,6 మంది ఒక్కదగ్గర గుమ్మిగుడటానికి వీలు లేదని ఒకవేళ గుమిగూడి ప్రచారం చేస్తే మాత్రం ఆర్ఒ అనుమతి ఉండాలన్నారు. యం.సి యం.సి కి సంబంధించి ఎలాంటి వీడియో ప్రకటన చేసిన ముందుగా యంసియంసి. అనుమతి పొందాలన్నారు. లేనిపక్షంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉలంఘన కింద కేస్ బుక్ చేయాలన్నారు. ఫోన్ ద్వారా వచ్చే మెసేజ్ లు, ఫోన్ ద్వారా వచ్చే ఆడియో ప్రచారానికి సైతం ముందస్తు అనుమతి పొందాలని తెలిపారు. పెయిడ్ న్యూస్ పై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కు ఎలక్షన్ నోటిఫికేషన్ వెలు వడటంతో నియమాళి అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించి గుడ్ వర్క్స్ ను నమోదు చేయాలన్నారు. ఎస్-ఎస్‌టి, ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి, వివిటీ, అకౌంట్ టీంల సిబ్బంది ఆయా సందర్భంలో మెరుగైన సేవలు అందించాని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియామాలను ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు ఆయా శాఖల అధికారులు ముందుండాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యము వహిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనుమతి లేకుండా చట్టవిరుద్ధ కార్యక్రమాలకు పాల్పడేవారిని కట్టడి చేయాలన్నారు. నియోజకవర్గాలలో పోటీచేసే అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం గమనించాలని చెప్పారు. ఓట్ల కోసం ప్రజలకు నగదు, మద్యం, ఇతర సామాగ్రిని పంపిణీ చేస్తే సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని, పంపిణీ చేసే వస్తు సామాగ్రిని సీజ్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిడియా కోఅర్డీనేషన్ నోడల్ ఆఫీసర్ పి. సీతారామ్ నాయక్, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి నర్సింగ్ రావ్, ఎక్స్పేండేచర్ మానిటరింగ్ నోడల్ అధికారి బి. శ్రీనివాస్ బాబు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించండి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్



మహబూబ్ నగర్ : పాలస్తినాపై అమెరికా సామ్రాజ్య వాదం మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఆపాలని సీఐటీయూ రాష్ట్ర నాయ కులు కే గోపాల్ డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలస్తీనా పై అమెరికా సామ్రాజ్యవాద మద్దతు తో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ అమెరికా వత్తసుతో పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధం చేస్తుందన్నారు. దీనివల్ల పదివేల మంది పాలస్తినావాసులు, పసిపిల్లలు, మహిళలు, కార్మికులు చనిపోయారన్నారు.యుద్ధ నీతిని మరిచి ఆస్పత్రి పైన రాత్రిపూట బాంబులు వేసి ప్రజలను చంపడం అనేది సమంజసం కాదన్నారు.లక్ష మంది వరకు గాయాల పాలయ్యారని, క్షతగాత్రులుగా మారారని ఆహారం ,నీరు కనీస అవసరాలు లేక అల్లాడుతున్నారన్నారు. తక్షణం యుద్ధం ఆపాలని పాలస్తి నాకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ పాలస్తీనాను ప్రపంచ పటం నుంచి తుడిచివేసే చర్యలు అమెరికా చేస్తుందని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాద దూరహంకారం మానుకోవాలన్నారు. తక్షణం శాంతి నేలకొలపాలని ఆయన కోరారు. 1920లో ప్రపంచ పటంలో లేని ఇజ్రాయిల్ నేడు పాలిస్తీనాను కబళించి వేస్తుందన్నారు. దీనికి సామ్రాజ్యవాద దేశాలు మద్దతు పలకడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి, గోనెల రాములు, వరద గాలన్న, బి చంద్రకాంత్, రాజ్‌కుమార్, వేణుగోపాల్, సత్తయ్య, కృష్ణయ్య వస్తా బేగం, గోవింద నాయక్, రాజు, చంద్రయ్య సిద్ధమ్మ రాజేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

మహబూబ్‌నగర్

ఆదివారం | నవంబర్ 5,2023 | www.navatelangana.com

రిటర్నింగ్ ఆఫీస్‌ను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ - జడ్చర్ల



జడ్చర్ల నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసును ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ రవి నాయక్ తనిఖీ చేశారు.జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, ఇతర విషయాలను పరిశీలించారు .నామినేషన్ల సందర్భంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. జడ్చర్ల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, జడ్చర్ల ఏఈఆర్ఓ శ్రీనివాస్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లికి చెందిన 100 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు జడ్చర్లలోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ... మా గ్రామంలో అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. మేమందరం ఏకతాటిపైకి వచ్చి అభివృద్ధికి మద్దతు పలుకుతూ కారుగుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

'కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు '



బాలానగర్ : కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ నాయక్ అన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బాలానగర్ జడ్పీటీసీ జరుకుల కళ్యాణి వివిధ గ్రామాలలో శనివారం వినూత రీతులలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. డాక్టర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా, మేడిగడ్డ తండా, కుర్వగడ్డ తండా, గంగాధర్ పల్లి గ్రామాలలో జడ్పీటీసీ కళ్యాణి లక్ష్మణ్ నాయక్ పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి ఓటర్లకు వివరిస్తూ రాబోయేఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ వాల్యా నాయక్, రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్ , లింగు నాయక్ , లక్ష్మయ్య , మాధవి , రవి జాదవ్ , వెంకట్ రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లేష్ , భూపాల్ రెడ్డి , దుబ్బ కృష్ణ , సూరి, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రఘువరన్ రెడ్డి.



బాలానగర్ : బాలానగర్ ఉమ్మడి మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఇది గాని పల్లి రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుద్ రెడ్డి సమక్షంలో శనివారం చేరినట్లు ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ సహాయంలో ఉమ్మడి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అభ్యర్థి అనిరుద్ రెడ్డి తెలిపారు.

బీఆర్ఎస్ ఇంటింటీ ప్రచారం



రాజాపూర్: రాజాపూర్ మండల కేంద్రంలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో ప్రచార భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం చేశారు. భాగంగా జడ్చర్ల నియోజకవర్గం డాక్టర్ శ్రీ లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు.కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ జడ్పిటిసి మోహన్ నాయక్ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కప్పిరి బచ్చిరెడ్డి ,ఎంపీపీ హన్మగల్ల నర్సింహులు బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి ముదిరెడ్డి పల్లి ఎంపీటీసీ శేఖర్ గౌడ్ గ్రామ సర్పంచ్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో తొలి నామినేషన్



జడ్చర్ల : జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాష్ట్రీయ సామాన్య ప్రజా పార్టీ తరఫున నామినేషన్ వేసిన బాలానగర్ మండలం పెద్దరేవల్లి గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది ట్రాన్స్ జెండర్ జానకమ్మ. జానకమ్మ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ హక్కుల కోసం పోరాడుతా అన్నారు. ట్రాన్స్ జెండర్స్ హక్కుల కోసం ఎన్నికల బరిలో నిలుస్తుంది అన్నారు.

ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

- 6 నుంచి జలజం ఇంటర్ స్కూల్ క్రికెట్ ట్రోఫీ
- లిటిల్ స్కాలర్స్ స్కూల్ డైరెక్టర్ విదుషి రాయ్



నవతెలంగాణ... మహబూబ్ నగర్

ప్రతిభ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని లిటిల్ స్కాలర్స్ స్కూల్ డైరెక్టర్ జలజం విదుషిరాయ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తమ తండ్రి జలజం సత్యనారాయణ క్రీడ రంగం అభివృద్ధి, క్రీడాకారులను ప్రోత్సహిం చడానికి ముందుండేవారన్నారు. పాఠశాలస్థాయిలో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది నుంచి క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 6 నుంచి 11వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ మైదానంలో '2వ జలజం సత్యనారాయణ ఇంటర్ స్కూల్ క్రికెట్ టీ-10 ట్రోఫీ' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నీలో 29 పాఠశాలల జట్లు పాల్గొంటున్నాయని, నాకౌట్ పద్దతిలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పది ఓవర్ల మ్యాచ్ లు ఉంటాయని, విన్నర్, రన్నరప్ ట్రోఫీలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ ఆల్ రౌండర్, బౌలర్, కీపర్ తదితర ట్రోఫీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని అన్నారు. అనంతరం క్రికెట్ టోర్నీ బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎండీసీఏ ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, పీఈటీలు వినోద్ కుమార్, అరుణ్ కుమార్, నాసర్, వెంకటయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

'అందితే జుట్టు అందకపోతే కాలు మంత్రి తీరు '



మహబూబ్‌నగర్ : పది సంవత్సరాల లో బీసీ నాయకులపై అక్రమ కేసులు వేధింపులు చేసి ఇప్పుడు ఎన్నికల సమయంలో అందితే జుట్టు అందకపోతే కాళ్ళు అన్న సామెత మాదిరిగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీరు ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.పి. వెంకటేష్ అన్నారు. శనివారం కార్యాలయంలో అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్ పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ బీసీ సెంటిమెంట్ పేరుతో మరోసారి బీసీలను మోసం చేసే కుట్ర మంత్రి చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ అక్రమంగా కేసులు పెట్టిన వారిలో అందరూ బీసీ నాయకులేనని ఆ కేసులను నేనే వాదిస్తున్నానని తెలిపారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాజీ మంత్రి చంద్రశేఖర్ టిఆర్ఎస్ పార్టీలో కలవడం ప్రజలు అసహ్యించుకుంటున్నారని వారు అన్నారు. ఎన్నికలలో బాలరాజు జూనియర్ కళాశాల మైదానంలో ఇదే మంత్రి తమ్ముని చంపిన అభ్యర్థికి ఎలా ఓటు వేస్తారని ప్రశ్నించిన వ్యక్తితో మీరు ఎలా తిరుగుతారని వారు ప్రశ్నించారు. సత్య స్వర్గంలో ఉన్న సత్యమన్న ఆత్మ గోశిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి తన అనుచర గణం ఎన్ని ఎత్తుగడలు ఎన్ని ఆవేదన వ్యక్తం చేసిన ఏ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని భీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో లక్ష్మణ్ యాదవ్ ,రాధా,అమర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వర్గానికి సముచిత స్థానం కల్పించే బాధ్యత నాదే: యెన్నం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో పత్తి వర్గానికి సముచిత స్థానం కల్పించే బాధ్యత నాదే అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు పుట్టిన వంశంలో పుట్టిన మనం ధర్మపాలన కోసం కృషి చేద్దాం తెలిపారు. మన భవిష్యత్తు కు బలమైన పునాదులు వేసుకునే అవకాశం ఇప్పుడు వచ్చింది, నాడు శిశుపాలుడు 100 తప్పుల వరకు శ్రీ కృష్ణుడు ఆగి అంతమొందించాడు.నేడు 10 సంవత్సరాల దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు ఓటు హక్కు అనే ఆయుధంతో అంతమొందించే అవకాశం మనకు ఇప్పుడు వచ్చిందన్నారు. మనం మన లక్ష్యాన్ని చేరాలంటే శ్రమించక తప్పదని, ఇన్నాళ్లు మన శ్రమదోపిడి జరిగిందన్నారు. కష్టజీవులు, శ్రమ జీవులు కురుమ యాదవ సోదరులని వారి శ్రమకు తగిన ఫలితం మన ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రతి సామాజిక వర్గానికి సముచిత స్థానం ఇస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డీసీసీ జనరల్ సెక్రెటరీ సిరాజ్ ఖాద్రీ, రాములు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బురుజు సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేంద్ర రాజు, మహబూబ్ నగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ యాదవ్, భీమయ్య, నరేష్, నాగరాజు తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పోలీస్ సిబ్బందికి రెయిన్‌కోట్‌లందజేత



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాబోయే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ పోలీసు సిబ్బందికి ఉలెన్ కోట్‌లను అందించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోలీసు వృత్తి అత్యంత కష్టతరమైనదని, చలి, ఎండ, వానలను లెక్కచేయకుండా అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పగలు, రాత్రి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. పోలీసు సిబ్బంది అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా జిల్లా సిబ్బందికి చలి, రెయిన్‌కోట్‌లు (ఉన్ని జాకెట్లు) ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని ఎస్పీ అన్నారు.

ఆర్థిక సాయాలు అందజేత



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన మట్కికార్ బక్కోజి(65) అనారోగ్యం తో మరణించారు. మృతికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కల్లేపల్లి గ్రామ సర్పంచ్ బాలమణి చిన్నశ్రీశైలం, ఎంపీటీసీ రఘునందన్, అధ్యక్షులు బండ శ్రీను, ప్రతాప్ మాదవ చారి, బంక మల్లయ్య, శంకరయ్య, పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని రాయపల్లి గ్రామంలో దూళ్ల బుచ్చమ్మ(85) అనారోగ్యంతో మరణించారు. మృతికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యకమంలో సర్పంచ్ గంగాధర్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ లక్ష్మయ్య, బాలానగర్ మల్లేష్ గౌడ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు పాలెం భాస్కర్ గౌడ్, మండల యువత ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహులు గౌడ్ పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని మోత్కులకుంట తాండ గ్రామపంచాయతీలోని మర్రి బాయి తండాలో కేతావత్ రాజు కూతురు సంధ్య వివాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణా నాయక్, కేతావత్ రాంచందర్, వార్డు మెంబర్ మంగ్యా నాయక్, హథీరామ్ నాయక్, సేవ్యా నాయక్, శ్రీకాంత్ నాయక్, శ్రీనివాస్ నాయక్, వాస్యా నాయక్, పాల్గొన్నారు.

15 రోజుల్లో బియ్యం అందించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ఖరీఫ్, రబీకి సంబంధించిన సీఎంఆర్ కష్టమ్స్ బియ్యం 15రోజులలో రైస్ మిల్లర్లు అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి ఆయా మిల్లర్లు బియ్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కో రైస్ మిల్లును రివ్యూ నిర్వహించి వారికి కేటాయించిన బియ్యం ఉన్న బ్యాలెన్స్‌ను మిల్లు కేపసిటిని బట్టి 15 రోజులలో ఖరీఫ్, రబీ దాన్యాన్ని పూర్తి చేయాలనీ ఆదేశించారు. ప్రభుత్వానికి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ఎందుకు బియ్యాన్ని సరఫరా చేయడం లేదని రైస్ మిల్లర్లను ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం అందించని పక్షంలో తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, డిసిఎస్ఓ రేవతి, డిఎం నిర్మల, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌ల మార్పు : కలెక్టర్



జోగులాంబ గద్వాల : పోలింగ్ స్టేషన్ల పేర్లు మరియు లోకేషన్‌లలో ఏదైనా మార్పులు ఉంటే సమాచారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాల్లో నందు రాజకీయ పార్టీ ప్రతినిధులు తహసిల్దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ రెండు నియోజకవర్గాల పరిధిలోగల పోలింగ్ స్టేషన్ల వాటి లోకేషన్ మార్పులపై చర్చించి ఆదేశాలు జారి చేశారు. ఓటర్లకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, రాజకీయ పార్టీ ప్రతినిధులు, తహసిల్దారులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం



ధరూర్ : ధరూర్ మండలంలోని కోతలగిద్ద గ్రామంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ సతీమణి గొంగళ్ల సాహితమ్మ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుండి బహుజన నాయకుడు సింహం గుర్తు ద్వారా పోటీ చేస్తున్నారని ఈ సందర్భంగా గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరేయటానికి ప్రతి ఒక్కరూ పూర్తి మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా నాయకురాలు రేణుక యాదవ్ మరియు గ్రామ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్



నవతెలంగాణ-గట్టు

మండలం ఎల్లందొడ్డి గ్రామ మాజీ సర్పంచ్ మోహన్, అహ్లాద్,పూజారి ఆంజనేయులు తదితరుల అధ్వర్యంలో బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.. కార్యక్రమంలోని మధుసూదన్ బాబు,వెంకటస్వామి గౌడ్, గట్టు మా బాషా,శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు : ఎస్పీ

• ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లోని చెక్ పోస్ట్ లలో,ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లోని సిబ్బంది, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల కోడ్ ను సమర్థవంతంగా అమలయ్యేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ సూచించారు. ఎన్నికల కోడ్ పర్యవేక్షణలో బాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ గారు ఇటిక్యాల, కోదండ పుర్, ఆలంపూర్ పోలీస్ స్టేషన్ లను, ర్యాలంపాడు చెక్ పోస్టులను సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో, సిబ్బంది తో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికలు నిర్వహణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, సరిహద్దు పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రచారాలు చేసే క్రమంలో



పోలీస్ సిబ్బంది షాడో పార్టీగా ఉంటూ నిఘా ఉంచాలని అన్నారు. మైక్ , ప్రచార అనుమతులు ఇచ్చిన టైమ్ లోనే పూర్తీ చేసుకునే టట్లు చూడాలని అన్నారు. గ్రామాలలో ఏ రోజు ఏమి జరుగుతుందో ప్రతి విషయం పోలీసుల దగ్గరా ఉండాలని అన్నారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీ గా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యల కు దిగిన సంబంధిత వ్యక్తులపై %వీజజ% వాయిలేషన్ కేసులు నమోదు చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని అన్నారు . సరైన ఆధారాలు లేకుండా రూ. 50 వేల కంటే ఎక్కువ మొత్తం లో డబ్బులను తీసుకెళ్తే సీజ్ చేయలని, గ్రామాలలో బెల్ట్ షాపు ల పై నిఘా ఉంచి లిక్కర్ ను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని అన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లే టట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చెక్ పోస్ట్ అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, ఎప్పుడూ అప్రమత్త%శీ%గా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో డి . ఎస్పీ శ్రీ పి.వేంకటేశ్వర్లు గారు, ఆలంపూర్ సి.ఐ రాజు, ఇటిక్యాల, కోదండపుర్, ఆలంపూర్ ఎస్సైలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరిక



నవతెలంగాణ-గట్టు

గద్వాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండల పరిధిలోని తుమ్మల చేరవు గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రకాష్ రెడ్డి, రాజప్ప డీలర్, గోవిందు మాజీ సింగిల్ విండో చైర్మన్, వెంకటన్న మాజీ వార్డ్ నెంబర్, లోకన్న, గట్టన్న, రాజు నరసింహ చారి పరుశరామ్ వినోద్ గోవిందు మేకల పల్లెన్న సీఎం ఆంజనేయులు వీరన్న డిఏపి గోవిందు కుళాయి గోపాల్ వీరితో పాటు మరో 140 మంది ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారువీళ్ళందరికీ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యేవారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నవంబరు 6వ తేదీన జరుగబోయే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారుఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ... రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు ఎంపీపీ పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ , గట్టు మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, ఎంపిటీసీ ఆనంద్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, రాము, మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తిప్రాస్‌పల్లిలో బీఎస్పీ ప్రచారం

నవ తెలంగాణ- ఊట్కూర్

ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని వీ జె ఆర్ ఫౌండేషన్ అధినేత మక్తల్ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని తిప్రస్ పల్లి గ్రామంలోబీఎస్పీ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్ రెడ్డి కి ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలకు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారథ్యంలో బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే పదిహేను లక్షల ఆరోగ్య బీమా తోపాటు ప్రతి నియోజకవర్గంలో రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు, పేద ప్రజల కోసమే నిరంతరం కృషి చేస్తానన్నారు సందర్భంగా కొందరు



బీ.ఎస్.పి పార్టీలో చేరినట్లు ఆయన ప్రకటించారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండు బిసి ఆహ్వానం చేయటం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అర్జున్ రాజ్ బండారి చంద్రశేఖర్ పాలెం వెంకటయ్యు బిఎస్పి నాయకులు కార్యకర్తలు విజేఆర్ వాలంటీర్స్ పాల్గొన్నారు

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



ధరూరు : ధరూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో గడపగడప తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో కారు గుర్తు కు నవంబర్ 30న ఓటు వేసి గెలిపించగలరు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డిఆర్.విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ జె. శ్రీని వాస్ రెడ్డి, ఎంపిటిసి దౌలన్న, సీనియర్ నాయకులు రాజ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కర్రెప్ప,కన్వీనర్ కుర్వ శ్రీనివాసులు, రామన్న, సత్యన్న, గోవింద్, యేసు, నాగారాజు, నర్సింహులు, పరుశ, దాసు, ఈశ్వర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

పేదల అవసరాలే బీఆర్ఎస్ మ్యానిఫెస్టో



- దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే దళిత బంధు పథకం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగారెడ్డి నిరంజన్ రెడ్డి
- మారెమ్మ కుంట నుంచి గాంధీ నగర్ వరకు ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ- వనపర్తి

పేద బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని, పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో కూడా ప్రజల అవసరాలు, అభ్యున్నతి లక్ష్యంగా రూపొందించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మారెమ్మ కుంట నుండి గాంధీ నగర్ వరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి , బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఎదురు వెళ్లి పెట్టుబడి సాయాన్ని అందిస్తూ పండిన పంటను సైతం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని , రాబోయే 5 ఏండ్ల కాలంలో రైతుబంధు ను 10 వేల నుండి 16 వేల కు పెంచుతామన్నారు. సౌభాగ్య లక్ష్మీ పథకం కింద అర్హులైన మహిళలందరికి నెలకు రూ 3 వేలు , వచ్చే ఏడాది ఏప్రిల్ - మే నెల నుండి పేదలందరికి రేషన్ కార్డులపై సన్నబియ్యం సరఫరా , స్వశక్తి మహిళా సంఘాలకు దశల వారిగా స్వంత భవనాల నిర్మాణం చేపడుతామని మంత్రి వివరించారు. రూ 200 పింఛన్ నుండి రూ 2016 లకు పెంచి ఆసరా పింఛన్ ద్వారా ఆసరాగా నిలిచారన్నారు. దళితులను గత ప్రభుత్వాలు కేవలం ఓట్ల కోసమే వదుకున్నారని ఎన్నడూ వల్ల అభివృద్ధి కోసం ఆలోచించిన పాపాన పోలేదన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని, అప్పుడే సమాజంలో ఉన్నతంగా ఉంటారని సీఎం కేసీఆర్ ఆలోచన నుండి పుట్టింది దళిత బంధు పథకం అని వారికి నచ్చిన రంగాల్లో ప్రభుత్వం పెట్టుబడులు పెట్టి వారి ఆర్థికంగా ఎదిగేందుకు పాటు పడుతున్నామని నాడు ఒకరి కింద పని చేస్తే దగ్గర నుండి ఓనర్ స్థాయి వరకు ఎదిగారని మంత్రి గుర్తు చేశారు. వనపర్తిని జిల్లా చేయడమే కాకుండా పరిపాలన భవనాల నిర్మాణం, నూతన ఉన్నత విద్యాసంస్థల రాకతో రాబోయే ఐదేళ్లలో పట్టణం పెద్ద ఎత్తున విస్తరిస్తుందని అన్నారు. రహదారుల విస్తరణతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టామని, జరుగుతున్న అభివృద్ధి మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు మరోసారి ఆశీర్వదించి, అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో మంత్రి వెంట జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, రాష్ట్ర సహకార యూనియన్ సభ్యులు తిరుమల మహేష్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్టణ పార్టీ అధ్యక్షుడు రమేష్ గౌడ్, పట్టణ ఎన్నికల సమన్వయ కర్త అరుణ్ ప్రకాష్ గారు, రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ విజయ్, జిల్లా సమన్వయ సభ్యులు రాములు యాదవ్, స్థానిక వార్డు కౌన్సిలర్ సత్యమ్మ శరవంద, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణయ్య, బండారు కృష్ణ, పుట్టపాకుల మహేష్, మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యామ్, అశోక్, నాయకులు పరంజ్యోతి, గంధం విజయ్, మంద రాము, కృష్ణ యాదవ్, రహీం, తిరుమల్, గులాం ఖాదర్, బాలరాజు, మురళి సాగర్, బిస్తీ శ్రీను, ఉస్మాన్, ముని కుమార్, బొడ్డుపల్లి సతీష్ కుమార్, గౌస్, గౌసి కురేష్ పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

- కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దాం.
- కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని కాంగ్రెస్ మండల యువ నాయకులు తీసుకువెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని వారు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఊరుకొండ మండల కేంద్రంలో జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జానంపల్లి అనిరుద్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల యువ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చే ఆరు గ్యారంటీలను ప్రజలు గుర్తించాలని అన్నారు. తెలంగాణ తెచ్చిన.. ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీని ప్రజలందరూ గుర్తించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తగిన న్యాయం జరుగు తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, మండల సేవాదళ్ అధ్యక్షులు పోలే గణేష్, పోలే భాస్కర్, టీజేఏసీ జడ్చర్ల అసెంబ్లీ ఇన్చార్జి ఆలకుంట వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ సంతోష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ రఫిక్, సంగప్ప గౌడు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, వాల్మీకి బాలస్వామి, ఆంజనేయులు, ఆకుల పరశురాములు, గోవిందు నరేష్, భగవంతు, నరేష్, మహేష్, అజీమ్, కాజా, కృష్ణయ్య, గుమ్మకొండ రామస్వామి, బాలయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్‌లో ఆదిపత్యం ఎవరికి ?

- అలంపూర్ అభివృద్ధి శూన్యం ?
- ఎస్సీ రిజర్వేషన్ అయినా..
- పదేండ్లుగా ఎమ్మెల్యేగా అబ్రహం
- చేసింది ఏం లేదు : కాంగ్రెస్
- దళితులు వెనుకబాటులో తప్ప నిధులు ఎక్కువ తెచ్చిన దాఖలాలు లేవు
- ప్రత్యేక నిధులు రావాల్సి ఉండగా శూన్యం.



నవ తెలంగాణ- ఉండవెల్లి

మాదిగ వర్గం ఇంకా అనకబడడానికి కుట్రలు జరుగుతున్నాయి. తప్ప సాధించింది ఏమీ లేదనేది ఉన్నది. ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా సంపత్ కుమార్ పనిచేసిన అధికార ప్రభుత్వం ఉన్న నిధులు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. అసెంబ్లీలో అనేకసార్లు సమస్యల పైన ప్రస్తావించిన సాధించింది ఏమీ లేదని విమర్శలు న్నాయి. నియోజవర్గంలో అనేక రంగాల్లోనూ దళిత వర్గాలు వెనుకబాటు పడి ఉపాధి అవకాశాల్లేక విద్యా రంగంలో పూరిగావెనుక బాటు ఉన్నది. అధికార ప్రభుత్వం ఉన్న ఎమ్మెల్యేగా కొన సాగిన అబ్రహం సాధించింది ఏమీ లేదన్నారు. తప్ప పేద వర్గాన్ని పట్టించుకునే పాపాన పోలేదా నిమర్శ లు న్నాయి.

అనేకసార్లు కలిసిన స్పందించకపోవడం అనే విమర్శలు లేకపో లేదు. 2023 సంవత్సరంలో ప్రస్తుతం ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. అనేక విమర్శలు ఉన్నా కూడా పార్టీ కార్యకర్తలు వ్యతిరేకించిన ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగు తున్నాడు. ఎస్సీ నియోజకవర్గం అభివృద్ధి చేయాల్సిన శాసనసభ్యులు గా ఉన్నారు. . దళిత బంధు బీసీ బంధు గృహలక్ష్మి పథకం కార్పొరేషన్ రుణాలు విద్యా వైద్యం ఉపాధి అంటే అవకాశాలపై ఎక్కువ నిధులు రావడానికి దృష్టి పెట్టి అభివృద్ధి చేయాల్సి ఉండగా అవేమీ జరగకపోవడంతో నేడు దుస్థితి యధావిధిగా ఉన్నది.



అలంపూర్ నియోజకవర్గం 2009లో ఎమ్మెల్యేగా ఎస్సీ రిజర్వేషన్ గా ఉంచడం జరిగింది . అప్పటినుంచి ఇప్పటివరకు అనేక మార్పులు జరిగిన అలంపూర్ నియోజకవర్గం మాత్రం అభివృద్ధి మాత్రం అనుకున్నంతగా జరగలేదు. అలంపూర్ నియోజకవర్గంలో దళిత బడుగు బలహీన వర్గాలు అధికమున్న ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత శాసనసభ్యులైనా అబ్రహంకు ఉన్నది. ఎక్కువ సంవత్సరాలు కాలం పదవిలో ఎస్సీ వర్గీకరణతో పది సంవత్సరాలు శాసనసభ్యులుగా అబ్రహం పనిచేశారు. బడుగు బలహీన వర్గాలు దళితులు గిరిజనులు వెనుకబాటు తప్ప అభివృద్ధి జరిగింది ఏం లేదని పలువురు విమర్శలొచ్చాయి .

అయోమయంలో.....అబ్రహం



అలంపూర్ నియోజకవర్గం రాజకీయం నేడు అయోమయ పరిస్థితిలో కొట్టు మిట్టుతుంది. భారత రాష్ట్ర సమితి పార్టీ బలంగా ఉన్న అలంపూర్ నియోజకవర్గంలో అందరూ ఆశిస్తున్నారు.అభివృద్ధి కోసం పాటుపడతారని తెలుస్తోంది.తన అభ్యర్థి గెలుపు కోసం గతంలో అహర్నిశలు కష్టపడి గెలుపు కోసం ప్రయత్నాలు చేశాడు.నియోజవర్గంలో చల్ల అంటే ఒక ప్రత్యేకత ఉంది. ఏది ఏమైనా చల్లవర్గం తన అభ్యర్థి గెలుపు కోసం జోరుగా ప్రచారం సాగుతుంది. ఈసారి గెలుపు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి తనయుడు విజయుడు దే గెలుపునీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ బీఫారం అయం మాయ పరిస్థితిలో ఉన్నది. ఎమ్మెల్సీ అభ్యర్థి కె బి ఫారం ఇస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. అబ్రహంకిచ్చిన ప్రయోజనం ఉండదని గెలిచే అభ్యర్థి అయిన చల్లా వర్గానికి కేటాయించాలని నియోజవర్గ ప్రజలు కోరుతున్నారు. అలంపూర్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు చల్లా వర్గం గెలిస్తే అభివృద్ధి ఏ విధంగా సాగుతుందో వేచి చూడాల్సిందే.

కాంగ్రెస్‌కు అధికారమిస్తే తెలంగాణ పరిశ్రమలన్నింటిని కర్ణాటకకే

- దొంగ సర్వేలతో ప్రజలను అయోమయానికి గురి
- విలేకరుల సమావేశంలో మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పొరపాటున కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే తెలంగాణ పరిశ్రమలన్నింటిని కర్ణాటకకు తరలించుకుపోతారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నెలకొల్పనున్న ఐఫోన్ పరిశ్రమను తరలించుకుపోయేందుకు కర్ణాటక ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. దొంగ సర్వేలతో ప్రజలను అయోమయానికి గురి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని అన్నారు. శనివారం కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రముఖ మైనార్టీ నాయకుడు సయ్యద్ ఇబ్రహీం బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా... మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి చంద్రశేఖర్ తో కలిసి మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గతంలో అచ్చం తన పేరు, తన తండ్రి పేరుతో ఉన్న వ్యక్తిని తీసుకువచ్చి ఎన్నికల్లో పోటీ చేయించి తనను ఓడించాలని కుట్ర చేశారని కానీ విజ్ఞులైన మహబూబ్ నగర్ ప్రజలు అది గమనించి తనకు అత్యధిక మెజారిటీని ఇచ్చి వారికి గుణపాఠం చెప్పారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడలేని నీచులు దౌర్భాగ్యులు ఇక్కడ ఉన్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి చిన్న అవకాశం ఇచ్చిన ప్రస్తుతం రాష్ట్రంలో మన నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడికక్కడ ఆగిపోవడమే కాకుండా అన్నీ అడ్డంగా అమ్మేస్తారని తెలిపారు. సర్వేల ఆధారంగా సీట్లు కేటాయిస్తున్నామని అన్న అధిష్టానం తీరా సీట్ల కేటాయింపులో మాత్రం వివక్ష ప్రదర్శించిందన్నారు. డబ్బులున్న నాయకులకు టికెట్లు కేటాయి ంచిందన్నారు. బీసీలను సీఎం చేస్తామన్న బిజెపి...బీసీ అభ్యర్థులకు మాత్రం టికెట్లు కేటాయించలేదన్నారు. పార్టీ అధ్యక్షుడుగా ఉన్న బీసీ నాయకుడు బండి సంజయ్ ను తొలగించి బీసీలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. షాద్ నగర్ లో పొలం దున్ని మహబూబ్ నగర్ లో విత్తనాలు వేస్తే ఎలా అని స్థానికంగా బిజెపి అభ్యర్థిత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో చాలామంది బిజెపి నాయకులు ఓడిపోతామనే భయంతో పోటీ చేయడం లేదని చంద్రశేఖర్ ఎద్దేవా చేశారు. గతంలో కని విని ఎరుగని విధంగా మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేసినందుకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను మూడోసారి కూడా పెద్ద మెజారిటీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ కు ఓటేస్తే అంధకారమే. : ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తెలంగాణ రాష్ట్రం అంధకారంలోకి వెళుతుందని చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఊరుకొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామంలో ఎంపీపీ రాధజంగయ్య అధ్యక్షతన చేపట్టిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత 64 ఏళ్లుగా ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూయించిందని.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి నాంది అని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని గుర్తు చేశారు. కరెంటు కష్టాల కాంగ్రెస్ కావాలా... నిరంతరంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం కావాలా అని రైతులు ఒక్క క్షణం ఆలోచించుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే పునరావృతం అవుతాయని.. ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలని కోరారు. కరెంట్ ఎప్పుడు వస్తది ఎప్పుడు పోతదో తెలియక పొలాల కాడే పడిగాపులుకాస్తూ అన్నదాతలు ఎన్ని అవస్థలు పడ్డారో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. మరి నేడు ఆపరిస్థితులు ఎక్కడైనా ఉన్నాయా రైతుల ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వచ్చేది మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అభివృద్ధి సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని భరోసానిచ్చారు. పలువురు మహిళలతో మాట్లాడుతూ... కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకు మరింత ప్రాధాన్యతను కల్పిస్తూ సౌభాగ్యలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా మూడు వేలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని, పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయ లక్ష్మమ్మఅంజయ్య, వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి, ఎంపీటీసీ గోపాల్ గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గిరి నాయక్, వెంకటేష్, మండల ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నాయ కులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శనివారం వ్యాక్సినేషన్ వేయాలి

- జిల్లా వైద్యాధికారి సుధాక ర్ లాల్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రతి శనివారం వ్యాక్సినేషన్ వేయాలని తెలిసిన సకాలంలో విధులకు రాని సిబ్బందికి ఒకరోజు వేతనం కట్ చేయాలని అదేవిధంగా వారికి మెమోలు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్ మండల వైద్యాధికారిని ఆదేశించారు. శనివారం తిమ్మాజిపేటలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొందరు వైద్య సిబ్బంది ఉదయమే సకాలంలో విధులకు రాలేదని గుర్తించిన డాక్టర్ సుధాకర్ లాల్ ఎవరెవరు రాలేదు తెలుసుకున్నారు. బుధవారం శనివారం విధిగా వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే సిబ్బంది ఉదయము 8:30 గంటల లోపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వ్యాక్సిన్ తీసుకొని క్షేత్రస్థాయిలోని సబ్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. మీరు తాపీగా గ్రామాలకు వెళితే పిల్లల తల్లిదండ్రులు వ్యవసాయ పొలాలకు వెళ్తారని అలాంటప్పుడు మీరు పోయి ఏం ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు. సకాలంలో విధులకు రానీ వైద్య సిబ్బందికి మెమోలు ఇవ్వాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వప్నను జిల్లా వైద్యాధికారి ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కొందరి వైద్య సిబ్బంది రికార్డులను ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బంది విదుల పట్ల నిర్లక్ష్యం వహించడం అంటే స్థానికంగా పర్యవేక్షణ లోపం ఉందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రవికుమార్ విద్యాసాగర్ క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నారు.

ప్రజలు పనిచేసే నాయకుడికి పట్టం కట్టాలి

- గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి బీఆర్ఎస్
- ప్రచారంలో ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజలు పనిచేసే నాయకుడికి పట్టం కట్టాలని మాజీ మంత్రివర్యులు, స్థానిక శాసనసభ్యులు చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఊరుకొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామాలలో ఎంపీపీ రాధజంగయ్య అధ్యక్షతన చేపట్టిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత 64 ఏళ్లుగా ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూయి ంచిందని.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి నాంది అని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని గుర్తు చేశారు. కరెంటు కష్టాల కాంగ్రెస్ కావాలా... నిరంతర వెలుగుల బీఆర్ఎస్ కావాలా..? అని ఎమ్మెల్యే రైతులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్లలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్ కేటాయిస్తూ, ప్రతిరోజు చెత్తను సేకరిస్తూ, డ్రైనేజీలు, సిసి రోడ్లు ఏర్పాటు చేసి గ్రామాల రూపు రేఖలు మార్చామని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటుచేసి అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలను కాపాడుకుంటున్నామని తెలిపారు. కనీసం 7 గంటల కరెంటు కూడా సక్రమంగా సరఫరా చేయకుండా అన్నదాతలను ఆగం చేసిన గత ప్రభుత్వాలు కావాలా... నిరంతరంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం కావాలా అని రైతులు ఒక్క క్షణం ఆలోచించుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు.

పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే పునరావృతం అవుతాయని.. ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలని కోరారు. కరెంట్ ఎప్పుడు వస్తది ఎప్పుడు పోతదో తెలియక పొలాల కాడే పడిగాపులుకాస్తూ అన్నదాతలు ఎన్ని అవస్థలు పడ్డారో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. మరి నేడు ఆ పరిస్థితులు ఎక్కడైనా ఉన్నాయా రైతుల ఒకసారి ఆలోచించు కోవాలన్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వచ్చేది మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అభివృద్ధి సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని భరోసానిచ్చారు.ఎంపీటీసీ గోపాల్ గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గిరి నాయక్, వెంకటేష్, మండల ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కేసీఆర్ సంక్షేమ ఫలాలు



- ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి.
- ఇంటి ఇంటికి మంత్రి నిరంజన్ రెడ్డి పాదయాత్ర.
- గౌరీ దేవి పల్లి లో ఇల్లు ఇల్లు తిరిగిన మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి
- అభివృద్ధి కార్యక్రమాలకు కేరాఫ్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండలంలోని బీఆర్ఎస్ సీనియర్ నేతలు శివరాం రెడ్డి, శశిందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని రోజు రోజుకీ ముమ్మరం చేస్తున్నారు. శనివారం గౌరీ దేవిపల్లి గ్రామంలో పల్లె నిద్ర చేసిన మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి ఉదయం నుంచి శానాయిపల్లి గ్రామం, గౌరీదేవి పల్లి గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ గులాబీ జెండా ప్రచార కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ " మేనిఫెస్టో " గురించి ప్రతి ఓటర్ కు వివరిస్తూ, వనపర్తి నియోజకవర్గం లో గడిచిన 9 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని చూసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని అందరూ ఆదరించాలన్నారు. గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం, ఈ 9 సంవత్సరాలలో గ్రామీణ ప్రాంత రోడ్లు, పట్టణ ప్రాంత రోడ్లు అభివృద్ధి చెందాయని అందుకు నిదర్శనం ప్రజల కండ్ల ముందే ఉందన్నారు. అంతే కాదు జిల్లాకు నూతన మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్, వ్యవసాయ, మత్స్య కళాశాలలు వచ్చాయని, తెలంగాణలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో వ్యవసాయానికి సాగు నీటి విషయంలో మరింత తోడ్పాటు అవుతుందని చేసి చూపించిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డికి దక్కిందని అన్నారు. వనపర్తి అభివృద్ధి జరగాలంటే మరోసారి వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించుకుంటేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గౌరీదేవి పల్లి సర్పంచ్ పార్వతమ్మ భర్త తిరుపతయ్య, సురేందర్ రెడ్డి, రామకృష్ణ, కృష్ణ, హరీష్, సుధాకర్, శానాయిపల్లి సర్పంచ్ లక్ష్మి, మధు, రేవల్లి మండలం ఎంపీపీ సేనాపతి, జడ్పీటీసీ భీమయ్య, మాజీ ఎంపీపీ జానకిరామ్ రెడ్డి, బండరాయిపకుల సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ పూర్ణ కంటి కిరణ్, సలేశ్వరం, శ్రీరాములు, వాయిస్ ఎంపీపీ మధుసుధన్ రెడ్డి, నాగపూర్ సర్పంచ్ శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, చిర్కపల్లి సర్పంచ్ దొర్ల రాములు, ఎంపిటిసి శ్రీశైలం, నాగం తిరుపతిరెడ్డి, వేణు, కే రాములు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

c
m
y
k

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ద్యాప నిఖిల్ రెడ్డి



ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజలను ఆదుకునే ఆపద్బాంధవుడు మాదారం సర్పంచ్ ద్యాప నిఖిల్‌రెడ్డికి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించి నట్లు శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. కాంగ్రెస్‌లో చాకచ క్యంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తనను గుర్తించి తనపై పూర్తి నమ్మకంతో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టినందుకు అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడుగా ద్యాప నిఖిల్‌రెడ్డిని నియమించడంతో మండల కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేసారు. అనంతరం నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. గత పదేళ్ల నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని మండలంలో ప్రజల మధ్య ఉంచడం జరిగిందని, ఈరోజు నాకు సరైన గౌరవం దక్కిందని భావిస్తున్నానని తెలిపారు. నా నియమాకానికి కృషి చేసిన జడ్చర్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డికి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవికి, డిసిసి అధ్యక్షులు వంశీకృష్ణకి ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలకు, తన అభిమానులకు, కాంగ్రెస్ శ్రేణులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని పేర్కొన్నారు.

నూతన పద్ధతులతోనే అధిక దిగుబడి

బిజినేపల్లి : వ్యవసాయంలో నూతన పద్ధతుల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ వి.సుధారాణి అన్నారు. మండలంలోని పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధిక సాంద్రత పత్తి సాగు చేపడితే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. యాసంగిలో అధిక దిగుబడి ఇచ్చే రకాలను వరి, వేరుశనగలలో విత్తుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి, కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ టి.ప్రభాకర్ రెడ్డి, దేశ ఇన్పుట్ డీలర్లు వ్యవసాయ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పూజలు

కోడేరు : మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆలయంలో శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

బిజినేపల్లి : ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మండలంలోని సాయినపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు సర్పంచ్ అవంతి అధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకు న్నారు. వారి వెంట కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కూచకుళ్ల సుహాసన్ రెడ్డి, ఆదివాసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాల్యానాయక్ ఉన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా జంగయ్య గౌడ్

వెల్దండ : మండలం కంటోనిపల్లి గ్రామంలో మండలం గౌడ సంఘం అధ్యక్షులు మట్ట వెంకటయ్య గౌడ్, తాలూకా ఉపాధ్యక్షులు మట్టమదన్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ కమిటీనీ ఎన్నుకున్నారు. గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా గౌని జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మట్ట అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గుంట్రాతి తిరుపతయ్యగౌడ్ , సలహాదారులు కేశమొని గుండాలు గౌడ్, బాలస్వామి గౌడ్, వెంకటయ్య గౌడ్, లింగయ్య గౌడ్ మట్ట సురేష్, హరీష్‌ల కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

6న వూషఉ మార్షల్ ఆర్ట్స్ సెలెక్షన్స్

కందనూలు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 6వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అండర్ 19 విభాగంలో వూషఉ మార్షల్ ఆర్ట్స్ సెలెక్షన్స్ నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ మహబూబ్ నగర్ రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరి బీ.పాపిరెడ్డి తెలిపారు. ఈ పోటీలు మహబూబ్ నగర్ స్టేడియం మైదానంలో సోమవారం ఉదయం 9గంటల నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. సెలక్షన్స్‌లో పాల్గొనదలచిన విద్యార్థులు తమ కళాశాల నుంచి ఇంటర్మీడియేట్ బోనఫైడ్ సర్టిఫికెట్ ఎస్సెస్సి ఎస్ఎస్సి మెమో జిరాక్స్ కాపీ తమ వెంట తీసుకొని రావాలన్నారు. వివరాల కోసం వూషఉ మార్షల్ ఆర్ట్స్ మహబూబ్ నగర్ రీజనల్ జనరల్ సెక్రెటరీ ఎం.డి.వాజిద్ అలీని 8297093100 నంబర్లో సంప్రదించాలన్నారు.

జైపాల్ యాదవ్ విజయానికి కృషి చేయాలి

- మున్సిపల్ ఛైర్మన్ సత్యం

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ సత్యం అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఛైర్మన్ పాల్గొని ప్రసంగించారు. 10సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షాహిద్, సింగల్ విండో ఛైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ ఛైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు భోజిరెడ్డి, సైదులు గౌడ్, యాదమ్మ శ్రీనివాస్, షాహిన్ తహేర్ అలీ పాల్గొన్నారు.

అభ్యర్థులు దాఖల అఫిడవిట్లను జాగ్రత్తగా పరిశీలించాలి

- సెంట్రల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ్ చౌదరి

నవ తెలంగాణ-కందనూలు

నామినేషన్ దాఖలు చేసే సందర్భంలో ఆర్వోలు ప్రతీ డాక్యుమెంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కేంద్ర ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ్ చౌదరి సూచించారు. శనివారం నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజక వర్గం 81 ఆర్వో ఆఫీసుల్లో నామినేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించు సందర్భంలో ప్రతి అంశాన్ని వాళ్లకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. అభ్యర్థులు అందజేసే అఫిడవిట్ వ్యయ సమాచారాల నమోదు రిజిస్టర్ను నమోదు చేసే అంశాలను ఆయన రిటర్నింగ్ అధికారికి వివరించారు. అఫిడవిట్లో ఆస్తుల వివరాలు తప్పులు సమర్పిస్తే డిస్క్ క్వాలిఫై అవుతారని ముందస్తుగానే అభ్యర్థులకు తెలియపరచాలన్నారు. నియోజకవర్గంలో మూడుసార్లు నిర్వహించే వ్యయ పరిశీలనకు అభ్యర్థులు హాజరుకావాలని వారికి ముందస్తుగా తెలియపరచాలన్నారు. డిస్క్ క్వాలిఫై అవుతారని తెలియపరచాలన్నారు. శనివారం నామినేషన్లు



దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, నాగర్‌కర్నూల్ డిఎస్పి సీఐ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కే.రాజేష్ రెడ్డి
- కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-తెలకపల్లి

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన, అల్ప సంఖ్యాక వర్గాల అభివృద్ధి సాధ్యమని నాగర్ కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పిటిసిలు సుమిత్ర, రోహిణి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపిటీసీ మొగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ లు వంశవర్ధన్



రావు, బాలగౌడ్, మనోహర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, బుచ్చిరెడ్డి, ఖదీర్ పాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ ఖాదర, మహేష్, వెంకటయ్య, గూళ్ల వెంకటయ్య,



కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

వంగూరు : అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపు లక్ష్యంగా వంగూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కొనేటిపూర్ సర్వారెడ్డిపల్లి తండా గ్రామాలలో శనివారం ప్రచారాన్ని ఉప సర్పంచ్ నర్మదా జనార్దన్ చేపట్టారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు రఫీ రమేష్ శ్రీశైలం జంగయ్య గఫూరు నందు రాఘవేందర్ మల్లేష్ కృష్ణయ్య శేఖర్ శ్రీను అజయ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

- సింగిల్ విండో ఛైర్మన్ భాస్కర్ రావు

నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 10ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కి శ్రీరామరక్షగా నేటి శాసనసభ ఎన్నికల్లో గెలుపుకు దోహదపడుతాయని వెల్దండ సింగిల్ విండో ఛైర్మన్ ముడతల భాస్కర రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు సమన్వయంతో, పనిచేసే ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను గెలిపించుకుందామన్నారు. సమావేశంలో సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, నాయకులు జైపాల్ నాయక్,



గోపాల్ నాయక్, భాస్కర్ రావు, ఉప సర్పంచ్‌నిరంజన్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భీమయ్య, వెంకటేష్, శేఖర్, దేవేందర్, నిరంజన్, రాజు ఉన్నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేద్దాం..

ఆమనగల్లు పట్టణంలో ఆదివారం నిర్వహించే కేటీఆర్ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని సింగిల్ విండో ఛైర్మన్ భాస్కర్ రావు అన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



తెలకపల్లి : మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో శనివారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాగర్‌కర్నూలు ఎమ్మెల్యేగా మరొకసారి మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్య, ఎంపిటిసిలు లక్ష్మమ్మ, విజయలక్ష్మి, పెట్రోల్ రాములు, నరసింహ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యం, బి.లక్ష్మణ్, ఎత్తపు రవి, గౌతమ్, పాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

తాడూర్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి గెలిపించాలని శనివారం శివాలయంలో పూజలు నిర్వహించి తాడూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు యారా రమేష్ ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంచాల పర్వతాలు, గ్రామ సర్పంచ్ యాదమ్మ, శ్రీనివాసులు, ఆంజనేయులు, బాలకృష్ణ పాల్గొన్నారు.

'బీరంను అధిక మెజార్టితో గెలిపించాలి'

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్త సైనికుల పనిచేసి బీరం హర్షవర్ధన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు గణేష్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం కేంద్రంలోని పోల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రైతు సమన్యాసమితి అధ్యక్షులు పి. నాగరాజు గారు, కొత్తపేట సింగిల్ విండో ఛైర్మన్ కట్ట రాజాగౌడ్ , మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సింగా రం వెంకటయ్య, జై గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గంట్రావత్ నారాయణ గౌడ్, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి, రామచంద్రయ్య, హర్ష అన్న యువసేన తాలూకా నాయకులు రవి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు



గుజ్జుల పరమేష్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, సర్పంచులుశ్రీనివాస్ రెడ్డి, గట్టయ్య , ఉప సర్పంచుల మషన్న, యువ నాయకులు రమేష్ రెడ్డి, వంశీ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, చిర్ల కృష్ణయ్య, గుంటి శేఖర్, సీనియర్ నాయకులు, మోహన్ రెడ్డి, ప్రేమ్ రాజారావు, ధర్మారెడ్డి, బాబురావు, హర్షన్న అభిమానులు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

వెల్దండ : మండలం మర్రిగుంత తండా పంచాయితీ పరిదిలోని కొత్త తండావాసులు సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో శనివారం జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు రవి నాయక్, బుడయ్యా, పులియ, తార్ సింగ్,దేవుజ, శంకర్ జాని రాము, రమేష్, పత్యా రాజేందర్ రమేష్ మంగళ్, పవన్, రాజు, తార్ సింగ్, పవన్, రాజు, ఠాగూర్, నందు,అఖిల్, భాస్కర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

7

వనపర్తి

ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com



వనపర్తిలో ఒక నామినేషన్ దాఖలు

వనపర్తి : వనపర్తి నియోజకవర్గంలో రెండవ రోజు ఒక నామినేషన్ దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతిరావు తెలిపారు. మొదటిరోజు అయిన శుక్రవారం నామినేషన్లు ఏమీ రాలేదని, రెండవ రోజు శనివారం అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ తరుపున వనపర్తి నియోజకవర్గం గోపాలపేట మండలం ఏదుల గ్రామానికి చెందిన కుందేళ్ళ అర్జున్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారని తెలిపారు.

ఇంటింటా ప్రచారం బీఎస్పీ



రేవల్లి : బండరాయి పాకుల గ్రామంలో బి.ఎస్.పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్ మరియు అసెంబ్లీ కార్యదర్శి కుంటి మధు కలిసి శనివారం గడప గడపకు తిరుగుతూ వనపర్తి నియోజకవర్గం లో తమ పార్టీ ఎమ్మెల్యే ముదిరాజ్ అభ్యర్థి నాగణమోని చిన్న రాములు ని భారీ మెజారిటీతో ఓటు వేసి గెలిపించగలరని, వారి యొక్క మేనిఫెస్టో ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేవేందర్, భూత్ అధ్యక్షులు జట్టుప్రోలు మధు, పూర్లకంటి యాదగిరి, మిద్దె నిరంజన్, మిద్దె రవి, భీముడు, రాజు, పూర్లకంటి ఉషన్, నిరంజన్, నితీష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

మహాసభ సన్నాహక సమావేశం

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల, ఆరేపల్లి గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6న నియోజకవర్గం కేంద్రమైన మక్తల్లో జరిగే కెసిఆర్ ప్రజా ఆశీర్వాదం సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ ,జడ్పిటిసి శివరంజని, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, గ్రామ అధ్యక్షులు కుమ్మరి వెంకటన్న, పిఏసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి , లక్ష్మీకాంత్ రెడ్డి, నాయకులు జానకి రాములు, వీరేశలింగం, కర్రె శ్రీను, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాలను విడుదల చేయాలి

పెబ్బేరు : వనపర్తి జిల్లా ధూప దీప నైవేద్య సంఘం అర్చకుల పరిస్థితి రోజు రోజుకు దీనస్థితిలోకి జారుతుందని కొత్తగా ఆర్డర్ కాపీ తీసుకొని 5నెలలు కావస్తున్నా జీతభత్యాలు అందాకా అర్చకులు అవస్థ పడుతున్నారని ధూప దీప నైవేద్యం అర్చకులు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంతా చార్యులు డిమాండ్ చేశారు. పేరు కి మాత్రం పది వేల రూపాయలు అని చెప్పడం జరిగింది. కానీ ఇప్పటికీ ఒక నెల జీతం కూడా అందని పరిస్థితి కాబట్టి ఎండోమెంట్ అధికారులు దీనిపై వెంటనే స్పందించి అర్చకుల వేతనాలు అందించగలరని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంతచార్యులు పెబ్బేరు మండల ఇంఛార్జి నవీన్‌కుమార్ చార్యులు తోటి అర్చకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని శుక్రవారం రాత్రి ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దండు శ్రీను ,ఉపాధ్యక్షులుగా రేవల్లి శ్రీనివాసులు ,దండు రామకృష్ణ, డాక్టర్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కిరణ్ ,సహాయ కార్యదర్శి అశోక్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జి అజయ్ కుమార్ ,సలహాదారులుగా గాలి పంపు శ్రీనివాసులు, పిన్నించర్ల మాసన్న , కట్టెల మండి రాజు, హమాలి వెంకటేష్, పట్నం కురుమూర్తి, బొల్లి భగవాన్, మేస్త్రి సిద్దన్న నియమితులయ్యారు. ఈ యొక్క కార్యక్రమం వనపర్తి ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చెన్నకేశవులు, మరియు అనుబంధ సంఘం నాయకులు గంధం గట్టయ్య ,ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు అజ్జ పాగా లక్ష్మణ్, ఆత్మకూరు దళిత నాయకుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

కొనసాగుతున్న చేరికల పర్వం

పెద్దమందడి : వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపర్వం కొనసాగుతూనే ఉంది. శనివారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన 20 మంది యువకులు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు తూడి మేఘారెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వనపర్తి పట్టణానికి చెందిన పలువురు ముస్లిం కార్యకర్తలు సైతం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాబు రెడ్డి, వివేకానంద, దిండు రవి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బిఆర్ఎస్ ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు, అమర చింత పట్టణాలలో శనివారం బిఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. ఆత్మకూరు పట్టణంలో వివిధ వార్డుల్లో టిఆర్ఎస్ కారు గుర్తుకు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, నరసింహ, వాసు, జగదీష్, రియాజ్ అలి, రవికుమార్, రఘు, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

అమరచింతలో.. అమరచింత పట్టణంలో శివాలయం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. 8వ వార్డు లు ఇంటింటికి తిరుగుతూ కారుకు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్, కోఆప్షన్ సభ్యు లు ఏపీ రాజేందర్, నాయకులు రాజేందర్ సింగ్, బాలరాజు, రాజ్ కుమార్, రాజు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ఓటింగ్‌పై అవగాహన

నవతెలంగాణ-వనపర్తి

జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల నందు శనివారం నాడు నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను అనే దానిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ రామ మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని కాబట్టి యువత మీ ఓటు హక్కును వినియోగించుకుంటూ ప్రతి కుటుంబం ప్రతి గ్రామంలో



ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలపాలని అదేవిధంగా సరైన నాయకులను ఎంచుకునే బాధ్యత ప్రతి ఒకరి పైన ఉందన్న విషయాన్ని అందరికీ తెలియజేయాలన్నారు గ్రామాలలో ఓటింగ్ శాతం మెరుగుగా ఉందని పట్టణ ప్రాంతాలలో ఇంకా మెరుగుపడవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు నేటి యువత కొత్తగా ఓటు వేస్తున్న వారు ఈవీఎంలలో జాగ్రత్తగా వేయాలని రిటర్నింగ్ అధికారులు ట్రస్టేడింగ్ అధికారులు చేసే పనిని కూడా ఆయన వివరించారు ఎక్కడైనా ఇబ్బందులు ప్రలోభాలకి గురి చేస్తున్నట్టు తెలిసినట్లయితే సి విజిల్ 1950 గ్రీవెన్స్ సెల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ శ్రీరంగాపురం తాసిల్దార్ మురళి డిపిఓ రాంబాబు వైస్ ప్రిన్సిపల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మర్రికుంటలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో శనివారం మర్రికుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి మెడికల్ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పాల్గొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు, 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలవుతాయన్నారు. రైతు భరోసా ప్రతి ఏటా 15000, రైతులు కౌలు రైతులకు 12000, వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్ అందజేస్తామన్నారు. గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాలు ఇంటి స్థలం కేటాయిస్తామన్నారు. యువ వికాసం పథకంలో విద్యార్థులకు 5లక్షలు విద్యా భరోసా కార్డు, ప్రతి మండలం లో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకంలో 4000 నెలవారి పింఛన్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అమలు చేస్తామన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని గుర్తు చేశారు. కావున ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కచ్చితంగా అమలు చేస్తామన్నారు. వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్ధన్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, పెబ్బేర్ మండల అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి,



జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, దిలీప్ ఎన్ఎస్ యువ మండల అధ్యక్షులు చరణ్, నాగార్జున ఆల్తా నసీర్ ముఖిద్ పాషా హమీద్ బిక్కుమీయా చీర్ల మన్నెంకొండ నాగరాజు ఆంజనేయులు నాగ స్వామి గంధం లక్ష్మయ్య అనిల్ రాజు మానస్ చిట్టెమ్మ జయమ్మ డి విజయ్ అబ్దుల్లా వెంకటేష్ డి శివ కొమ్ములబిల్లు శ్రీను రామ ఉదయ్ చంద్రకుమార్ రఘు రవి బాలు కార్తీక్ రమేష్ కాంతు మంగ నాయక్ రాజు నాయక్ మొగులయ్య రాము రవి మధు భాస్కర్ నవీన్ రమేష్ మహేష్ అంజి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత్ సమ్మిట్ సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలోని మత్స్య కార్మిక భవనంలో దళిత వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం దళిత మండల సమ్మిట్ జరిగింది. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మాషప్పలు అధ్యక్షత వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు. డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రవీందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్యు పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగం రిజర్వేషన్ల పరిరక్షణ కోసం సామాజిక న్యాయం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ తో డిసెంబర్ 4న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మణిపూర్ ఉత్తరప్రదేశ్ లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలు దళితులు ఆదివాసీలపై దమనకాండ పెరిగిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. పై సమస్యల పరిష్కారం కొరకు దేశవ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి గౌరవనీయ రాష్ట్రపతి గారికి అందజేయడం జరుగుతుందని వివరించారు. డిసెంబర్ 4న లక్షలాదిమందితో చలో ఢిల్లీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల గ్రామ సదస్సులు. రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు ద్వారా. దళిత గిరిజన మహిళల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో సిఐటియు జిల్లా నాయకులు ఏ.బుచ్చన్న, ఏఐటియుసి నాయకులు ఎస్.పి.శ్యాంసుందర్, ఎస్.సి.అరుణ్ కుమార్, ఇజ్రాయిల్ నిశాంత్, రవి సౌలు. చిట్టెమ్మ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

వనపర్తి : జిల్లా కేంద్రంలోని నాయకులు ప్రేమ్‌నాథ్ రెడ్డి, వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు 300మంది మంత్రి నివాస గృహం వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ దేవాలయం నుండి రామాలయం వరకు నిర్వహించిన బైక్‌ర్యాలీ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నేనావత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో పెద్ద గూడెం తండాకు చెందిన 5మంది, చందాపురం గ్రామానికి చెందిన మద్దిలేటి రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఎస్పీ నుండి 43 మంది, రేవల్లి మండలం పరిధిలోని గౌరిదేవిపల్లి గ్రామానికి చెందిన 30మంది మంత్రి నివాస గృహం వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సమక్షంలో చేరారు.

రేవల్లి : మంత్రి క్యాంపు ఆఫీసులో రేవల్లి మండలం శానాయిపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, బండరాయిపకుల జి.శేఖర్‌రెడ్డి, పి.బంగారయ్య, రేవల్లి సీనియర్ నాయకుడు శివరాంరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు. కార్య క్రమంలో సలేశ్వరం, బండరాయిపాకుల సర్పంచ్ నారాయణ, శానాయిపల్లి సర్పంచ్ చిన్నప్ప రెడ్డి, జడ్పిటిసి భీమయ్య, రేవల్లి సర్పంచ్ శివరాం రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, జానకిరామ్ రెడ్డి, చీర్కపల్లి సర్పంచ్ దొడ్డ రాములు, నాగపూర్ సర్పంచ్ శ్రీనివాసులు, గౌరిదేవిపల్లి సర్పంచ్ తెప్ప తిరుపతయ్య పాల్గొన్నారు. గౌరిదేవిపల్లిలో బీజేపీ ముఖ్య నాయకులు శనివారం మంత్రి సమక్షంలో చేరారు. కార్యక్రమంలో ఎస్ సురేందర్ రెడ్డి, ఎస్ శీధర్ రెడ్డి, ఎస్ నారాయణ రెడ్డి, తిరుపతయ్య, కె కృష్ణ, రామకృష్ణ, వై మాసయ్య, వేణు, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

న్యాయ సేవ విభాగం వైద్య శిబిరాలు

నవతెలంగాణ-కందనూలు

జిల్లా న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను న్యాయవాదుల కుటుంబాలు, వివిధ కోర్టుల సిబ్బంది కుటుంబ సభ్యులు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు కోరారు. శనివారం జిల్లా కోర్టుల ప్రాంగణంలో జిల్లా న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ ఎన్నో ఉడుకులతో సతమత మవుతూ వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యం చూపుతూ మానసిక వర్ధిల్లతో ప్రతి ఒక్కరు శరీర పటుత్వాన్ని కోల్పోయి అనతికాలంలోనే వృద్ధాప్యాన్నికోరి కొనితెచ్చుకుంటున్నారన్నారు. ఏవైనా శుభకార్యాలు, వేడుకల్లో పాల్గొనేవారు సాధ్యమైనంతవరకు సంబరాలకు దూరంగా ఉంటూ, అధిక శబ్దంతో కూడిన డీజేలకు అనుగుణంగా ఒళ్ళు మరచి నృత్యాలు చేయడం తగదని, చేయకూడని సాహసాలు చేస్తూ ప్రాణాల మీదకు కొనితెచ్చుకుంటున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నావని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఏలాంటి భావోద్వేగాలకు గురికాకుండా లేనిపోని గొడవలకుదిగుతూ తీవ్ర ఒత్తిడికి గురవడం తగదనీ, ప్రతి ఒక్కరు సాధ్యమైనంతవరకు సామాన్య జీవనం సాగించేలా అలవాటు చేసుకోవాలన్నారు. ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ నడక, వ్యాయామం, యోగ పాటిస్తూ పరిమిత భోజనం చేస్తూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉన్ననాడే ప్రతి ఒక్కరీ జీవిత కాలం పెరిగి సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. న్యాయ సేవ సంస్థ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాలలో న్యాయస్థానాల ఉద్యోగులు, న్యాయవాదుల కుటుంబాల సభ్యులు, విధిగా హాజరై ఎలాంటి శారీరక రుగ్మతల సమస్యలు ఉన్న వైద్యులకు వివరించి ప్రతి రుగ్మతకు చేసే పరీక్షలను చేయించుకొని నివేదికలను విధిగా ఉంచుకోవాలన్నారు. ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తిన ముందుగా సంబంధిత వైద్య నిపుణులచే కౌన్సిలింగ్ తీసుకొని అందుకు అనుగుణంగా పరీక్షలు, చికిత్సలు చేయించుకో వాలనీ కోరారు. సంస్థ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో గ్రామాలలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించనున్నామని, ముందుగా మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రయోగాత్మకంగా మెగా వైద్య శిబిరాల



ను నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాలకు విస్తరింపజేస్తామన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ నేతృత్వంలో వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బందిచే న్యాయమూర్తులు, కోర్టుల ఉద్యోగులు న్యాయవాదులకు వైద్య పరీక్షలతోపాటు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి విభాగం కన్వీనర్ జి.సబిత, న్యాయమూర్తి మౌనిక, వైద్యులు నీరజ్, శివప్రసాద్, కీర్తన, సిబ్బంది కేశవులు, పర్వతాలు, రజిత, సుజాత, రమాదేవి, న్యాయవాదులు పాల్గొన్నారు.

సభలు, సమావేశాలు, ర్యాలీలలకు లెక్క పక్కగా ఉండాలి

- **సెంట్రల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్**

నవతెలంగాణ -కందనూలు

సభలు, సమావేశాలు, ర్యాలీలలకు లెక్కలు తప్పని సరిగా ఉండాలని సెంట్రల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ బేరా రామ చౌదరి అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్‌తో కలిసి ఎఫ్ 12 హాల్లో జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని జిఎస్టి, ఎంసీసీ, సోషల్ మీడియా ఎంసిఎంసి విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనమతి లేకుండ సభలు,



సమావేశాలు నిర్వహించడం సరికాదని ఎక్స్‌పెండేచర్ అధికారులు నిఘాపెట్టాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటిలో నిలబడిన నేతలు ఎన్నికల నియమ, నిభందనలు పాటించాలన్నారు. ఎలెక్ట్రానిక్ మీడియాలో విజువల్ ప్రకటనకు తప్పనిసరిగా యంసీయంసీ అధికారులతో అనుమతి తిసుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా వివిధ రకాల వస్తువులను తరలించే క్రమంలో సదరు వ్యక్తి వాదనలకు దిగితే వెంటనే అక్కడ ఉన్న మెజిస్ట్రేట్ అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల పర్యవేక్షణ కమిటీ ఎక్స్‌పెండేచర్ నోడల్ అధికారి బి.శ్రీనివాస్ బాబు, ఏఈఓలు రాజశేఖర్, శ్రీరాములు పాల్గొన్నరు.

అసంఘటిత కార్మికుల, ఉద్యోగ భద్రత ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

- **సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు**

నవ తెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి ఎలాంటి కనీస వేతనాలు అదేవిధంగా సంక్షేమ బోర్డు వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల కార్మికవర్గం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఈ అంశాలను అన్నింటిని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75ఏళు గడిచిపోతున్న కార్మికవర్గం యొక్క కనీస వేతన చట్టాలు ఉద్యోగ భద్రత సంక్షేమ బోర్డు లాంటి సౌకర్యాలు అందకపోవడంతో కార్మికవర్గం ఎలాంటి సౌకర్యాలు సాధించకుండానే కార్మికవర్గం హక్కులను కోల్పోతుంద



న్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోటి మంది పనిచేస్తున్న ప్రధానంగా రవాణా రంగ కార్మికులు, బిల్డింగ్ నిర్మాణ కార్మికులు, హమాలి కార్మికులు తమ రెక్కలు ముక్కలు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని సృష్టిస్తున్న కార్మిక వర్గాల యొక్క ప్రయోజనాలు విస్మరించిందన్నారు మరొకవైపు కనీస వేదన చట్టాలు కనీస వేతన జీవోలు లాంటివి అమలు చేయకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. కేవలం ఎన్నికల వచ్చినప్పుడు మాయమాటలు చెప్పి కార్మిక వర్గ ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోకుండా డబ్బు మద్యం ఆశ చూపి కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ప్రధానంగా హమాలి కార్మికులు రవాణా రంగ కార్మికులకు ఎలాంటి సంక్షేమ బోర్డు లేకపోవడం వల్ల కార్మికులు తమ జీవితాలను ప్రమాదకర పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడి, ఆశా, మధ్యాహ్నం భోజనం, ఐకెపి వివోఏలు గ్రామ పంచాయతీ మున్సిపల్ తదితర రంగాల కనీస వేతన అమలు కోసం రానున్న ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఆయన రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు దశరథం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తా..

- **కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**

నవతెలంగాణ-కల్వకుర్తి

ఇప్పటికే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నియో జకవర్గంలోని పలు మండలాలకు సాగునీరు అందిస్తున్నా మని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలంలోని వాసుదేవ్‌పూర్, సరికొండ గ్రామాలలో ఆయన పార్టీ ముఖ్య నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, బాలాజీ సింగ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో స్థానికులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికార పార్టీతో పాటు బిజెపి నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల మాదిరిగా పనిచేసే కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు.





నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే కల్వకుర్తిని అభివృద్ధి విషయంలో నంబర్ వన్ గా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా మారుస్తానని అన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తానని అన్నారు.సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసారని ఆయన మండిపడ్డారు. ప్రచార కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత

- **ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల నేపత్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ఎలక్షన్ సామగ్రి కొరకు కేటాయించిన స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర బలగాలతో కట్టుదిట్ట మైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. అనంతరం ఆయన డీఎస్పీతో కలిసి నాగర్‌కర్నూల్ టౌన్‌లో మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న స్టింగ్ రూంను తనిఖీ చేసి దిశ నిర్దేశాలు చేశారు.

జిల్లాలో 3వేల మంది ఉపాధ్యాయులకు ఎన్నికల బాధ్యతలు

- **డీఈఓ గోవిందరాజులు**
- **నవంబర్ 5 దరఖాస్తులకు చివరి తేదీ**

నవ తెలంగాణ-కందనూలు



అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల దరఖాస్తుకు ఈనెల 5వ తేదీ వరకు సంబంధిత మండల విద్యాధికారులకు అందజేయాలని ఉందని డిఈఓ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. వంద శాతం పోలింగ్ లక్ష్యంగా చర్యలు చేపడుతున్న ఎన్నికల కమిషన్ నిబంధనలకు మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రతి ఉద్యోగి తప్పక ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం ఈనెల 5వ వరకు దరఖాస్తు చేసుకునేందుకు జిల్లా ఎన్నికల అధికారి వీలు కల్పించారు. ఈ నెల ఆరో తేదీన డిఈవో కార్యాలయంలో ఆయా మండలాలకు చెందిన ఉపాధ్యాయుల పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులను మండల విద్యాధికారులు సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు తమ ఎన్నికల ఆర్డర్ కాపీ తో పాటు ఓటర్ కార్డును తప్పనిసరిగా జతపరచాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బందికి ఆర్వో కేంద్రాలలో రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరించుకొని బ్యాలెట్ పేపర్లను అందజేస్తారని అక్కడే ఏర్పాటు చేసే బ్యాలెట్ బాక్సుల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

5 నుంచి ఓపెన్ డిగ్రీ తరగతులు

నవతెలంగాణ-కందనూలు

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న 3వ సెమిస్టర్, 5వ సెమిస్టర్ విద్యార్థు లకు కౌన్సిలింగ్ తరగతులు ఈనెల 5 నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతాయని అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాసులు తెలిపారు. కావున విద్యార్థులు ప్రతి ఆదివారం, రెండవ శనివారాలలో కళాశాలలో నిర్వహించబడే తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7382929779 నెంబర్‌ను సంప్రదించవచ్చున్నారు.

లంచగొండితనాన్ని వ్యతిరేకించాలి

- **బ్యాంకు మేనేజర్ పరమేశ్వర్**

నవతెలంగాణ-తెలకపల్లి

ప్రతి ఒక్కరూ లంచగొండితనాన్ని వ్యతిరేకించాలని ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ పరమేశ్వర అన్నారు. శనివారం మండల పరిధిలోని కార్వంగ గ్రామంలోని ఆంధ్రప్ర దేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కార్వాంగ శాఖ ఆధ్వర్యంలో లంచగొండితనానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కలిగించ డానికి ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ పరమేశ్వర్ మాట్లాడుతూ మన చుట్టుపక్కల జరుగుతున్న లంచగొండితనం వల్ల దేశాభివృద్ధికి అవరోధం ఏర్పడుతుందని ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, పౌరులు, ప్రతి ఒక్కరు లంచగొండితనాన్ని వ్యతిరేకించాలన్నారు. ఎక్కడ లంచగొండితనం కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. లంచం తీసుకోకూడదు లంచం ఇవ్వకూడదని ప్రముఖుల, యువకులు, ప్రజలు, రైతులచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు గాజుల స్వా మి, అడ్వకేట్ ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కావాలి కాశన్న, తోకల రాజేందర్ రెడ్డి, జక్క స్వామి రెడ్డి, బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీస ర్ తులశమ్మ, క్యాషియర్ పివి.శాస్త్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశాన్ని అమ్మేందుకు బీజేపీ కుట్ర

విభజించు - పాలించు పాలసీతో దేశ సమగ్రతకు ముప్పు

- రైతులు, కూలీలు, కార్మికులకు వ్యతిరేకంగా మోడీ విధానాలు
- అందుకే బీజేపీని ఓడించాలి : ఎస్వీకే వెబినార్‌లో అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డా. అశోక్ ధావలే

హైదరాబాద్ : దేశాన్ని కార్పొరేట్లకు అమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డా. అశోక్ ధావలే అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా వ్యాపారుల పరం చేస్తుందని చెప్పారు. బ్రిటీష్ వారు అమలు చేసిన విభజించు - పాలించు పాలసీని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదనీ, దీనివల్ల దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందన్నారు. "బీజేపీని ఓడించాలని కిసాన్ మోర్చా ఎందుకు పిలుపునిచ్చింది" అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం శనివారం నిర్వహించిన వెబినార్‌లో అశోక్ ధావలే మాట్లాడారు. దేశంలో రైతులు, రైతు కూలీలు, కార్మికులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, బీసీలు, విద్యార్థులకు వ్యతిరేకంగా బీజేపీ విధానాలున్నాయనీ, అందుకే త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల్లో కూడా బీజేపీని ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత కిసాన్ సభ పిలుపునిచ్చిందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను దేశ రైతాంగం సమిష్టిగా ఏకతాటిపైకి వచ్చి తిప్పికొట్టిందన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రోడ్లపై 380 రోజులు రైతులు ఆందోళన చేయడంతో మోడీ ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. ఆ ఉద్యమంలో 750 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అమరులకు నివాళు లర్పించారు.

మోడీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో లక్షకు పైగా రైతులు, రైతు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారని నేషనల్ క్రై రికార్డ్సు బ్యూరో ప్రకటించిందనీ, ప్రపంచ ఆకలి సూచి-2023లో బారత దేశం 111వ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని చెప్పారు. రైతులు పండించే ప్రతి పంటకు ఎమ్మెస్పి ఇవ్వాలన్న స్వామినాథన్ కమిషన్ సిపార్సులను మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచడంతో రైతుకు సాగు భారంగా మారిందన్నారు. ప్రతి పంటకు ఎమ్మెస్పి ప్రకటించాలనీ, రైతులు, రైతు కూలీలకు ప్రతి నెలా పెన్షన్ ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని అశోక్ ధావలే డిమాండ్ చేశారు. వరికి కేంద్రం ప్రకటించిన మద్దతుధర కంటే అధికంగా కేరళలో రైతులకు ఆరాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26,27,28 తేదీల్లో దేశ వ్యాప్తంగా మహా ధర్నాకు ఎస్‌కెఎంతో పాటు అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అశోక్ ధావలే చెప్పారు.

మహాదేవ్ యాప్ పేరిట కాంగ్రెస్ అవకతవకలు

- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాదేవ్ యాప్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఆర్థిక అవకతవకలకు పాల్పడు తున్నదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రతి ఒక్కరి నెంబర్ వస్తుందనీ, అప్పుడు వాళ్లు కూడా జైలుకు వెళ్లాల్సిందేనని ఎమ్మెల్సీ కవితనుద్దేశించి అన్నారు. తెలంగాణ సర్కారు గొప్పలు చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందనీ, ఆ ప్రాజెక్టు బిగ్గెస్ట్ ఇంజినీరింగ్ బ్లండర్ అని విమర్శించారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శని వారం హైదరాబాద్‌కు వచ్చారు. రాజా సింగ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హోటల్ కత్రియాలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా తాను బ్యాట్ మెన్‌గా వచ్చాననీ, బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో దోచుకున్నాయని ఆరోపించారు.

రాజస్థాన్ సచివాలయ ంలో కోట్లు, కిలోల కొద్దీ బంగారం దొరకడమే దానికి నిదర్శనమన్నారు. విదేశాల నుంచి కూడా ఆ పార్టీకి డబ్బులు వస్తున్నాయనీ, మహాదేవ్ యాప్ పేరిట రూ.508 కోట్లు ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ భాగేల్ కు అందాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారెంటీలు వర్కవుట్ కావట్లేదన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఆలస్యంతో ఎంతోమంది మరణించారని తెలిపారు. సీఎం కేసీఆర్ మంచి చేస్తారనుకుంటే నిరు ద్యోగులను మోసం చేశారని ఆరోపిం చారు.

కేసీఆర్ జాతీయ రాజకీయాలు చేద్దామనుకుంటే ఆయన బిడ్డ కవిత ఢిల్లీ లిక్కర్ కేసులో జాతీయ స్థాయి వార్తల్లో నిలిచిందని విమర్శించారు. లిక్కర్ కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి జైల్లో ఉన్నారనీ, తప్పు చేసిన వారెవ్వరూ తప్పించుకోలేరని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరివార్ సర్వీస్ కమీషన్‌గా మారిందని ఆరోపించారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. హామీలన్నీ విస్మరిం చారని విమర్శించారు.

మేడిగడ్డ బ్యారేజ్‌పై సీబీఐ విచారణ జరపాలి

- నిజానిజాలను ప్రజలకు తెలపాలి : కిషన్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి/ మహాదేవపూర్

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగుబాటుపై సీఎం కేసీఆర్ వెంటనే సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. లేదంటే ప్రభుత్వమే సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను తెలంగాణ సమాజానికి తెలపాలని కోరారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌లో కుంగిపోయిన పిల్లర్లు, ప్రాజెక్టును శనివారం కిషన్ రెడ్డి నేతృత్వంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, భూపాలపల్లి మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు చందుపట్ల కీర్తి రెడ్డి, చందుపట్ల సునీల్ రెడ్డి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా మేడిగడ్డ ప్రాజెక్టును విహంగ వీక్షణం చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బ్యారేజ్‌లో 20వ పిల్లర్లు కుంగిపోవడం, పగుళ్లు ఏర్పడటంతో మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కోట్ల రూపాయల ప్రజా సొమ్మును కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. అతనే ఇంజినీరింగ్, కాంట్రాక్టర్ ఇతర అవతారాలెత్తి అవినీతికి పాల్పడ్డారని, ప్రజలెరికీ మేలు జరుగకపోగా సీఎం కుటుంబ సభ్యులే లబ్ది పొందారని ఆరోపించారు. ప్రాజెక్టులో జరిగిన ఘటన తెలియగానే విచారణ కోసం కేంద్ర జల మంత్రిత్వ శాఖకు లేఖ రాశానని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు కాళేశ్వరాన్ని పరిశీలించి కేంద్రానికి కీలక అంశాలు నివేదించినట్టు తెలిపారు. ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందన్నారు.

ఫాక్స్‌కాన్‌పై కేటీఆర్ తప్పుడు ప్రచారం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌కు రావాల్సిన కర్నాటక రాష్ట్రానికి తరలించాలంటూ డీకే శివకుమార్ ఫోక్స్‌కాన్ కంపెనీకి లేఖ రాసినట్టు మంత్రి కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం సమస్యను పక్కదారి పట్టించేందుకు కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వార్ రూమ్ నుంచి డీకేతో మాట్లాడామనీ, ఆయన లేటర్‌హెడ్ ట్యాపర్ చేసినట్టు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని తెలిపారన్నారు. గ్రామ, బూతు స్థాయి నాయకుడిలా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను బదనాం చేసేలా ఆయన ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఫేక్ న్యూస్, మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఓయూలో బస్సు పెట్టి కర్నాటకకు రమ్మంటే కేటీఆర్ రాలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారీ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.

15 రోజులు... 54 నియోజకవర్గాలు

సీఎం కేసీఆర్ ప్రచారం షెడ్యూల్ ఖరారు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 13 నుంచి 28వ తేదీ వరకు 15 రోజుల్లో 54 నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించారు.

ఇప్పటి వరకు 30 నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభల పేరుతో సుడిగాలి పర్యటనలు చేస్తూ, పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఆయన ఈ స్పీడ్‌ను మరింత పెంచారు. రోజూ కనీసం మూడు నుంచి నాలుగు నియోజవర్గాల్లో జరిగే బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటారు. ఈ నెల 9 నుంచి 12 వరకు జరిగే సభల షెడ్యూల్ గతంలోనే ఖరారైన విషయం తెలిసిందే. ఈ నెల 9న సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలు చేస్తారు.

25న హైదరాబాద్‌లో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. 28వ తేదీ వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజవర్గాలతో పాటు తాను పోటీచేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే సభతో ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తారు.

దేశానికి దిక్సూచి తెలంగాణ మోడల్

- షోలాపూర్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశానికి తెలంగాణ మోడల్ దారిచూపుతుందనీ, సీఎం కేసీఆర్ పాలనలో అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహారాష్ట్రలో చేనేత కార్మికుల బాధలు, కష్టాలు తీరాలంటే తెలంగాణ నమూనానే ఏకైక పరిష్కారమని అభిప్రాయపడ్డారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా షోలాపూర్ వెళ్లిన ఆమె అక్కడి వస్త్ర పరిశ్రమలను సందర్శించి, వాటి నిర్వాహకులు, కార్మికులతో మాట్లాడారు. దానికి సంబందించిన వీడియోను ఆమె ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పరిశ్రమలకు నీరు, విద్యుత్ కొరత తీవ్రంగా ఉన్నాయనీ, కరెంటు చార్జీలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా లేవన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న పథకాలను ఆమె వివరించారు.

బీజేపీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యం

- ఎన్‌ఈపీ, ఫీజుల పెంపుపై ఆగ్రహం
- 16 విద్యార్థి సంఘాలతో కూటమి
- కేంద్రం తీరును తప్పుబడుతూ భారీ ఎత్తున ప్రచారానికి ప్రణాళికలు



న్యూఢిల్లీ : కేంద్రంలోని అధికార బీజేపీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఏకమయ్యారు. బీజేపీని, నూతన విద్యా విధానం (ఎన్‌ఈపీ), క్యాంపస్‌లలో మతతత్వం, ఫీజుల పెరుగుదలను వ్యతిరేకిస్తూ దాదాపు 16 విద్యార్థి సంఘాలు చేతులు కలిపాయి. ఇందులో వామపక్ష, ప్రతిపక్షాలకు చెందిన విద్యార్థి సంఘాలు ఉన్నాయి. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, సీఆర్జేడీ, డీఎంకే విద్యార్థి విభాగం, ఎన్ఎస్‌యూఐ, సమాజ్‌వాదీ ఛాత్ర సభ వంటి పేరు పొందిన విద్యార్థి సంఘాలు ఇందులో ఉన్నాయి. ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే తీసుకొచ్చిన ఎన్‌ఈపీని విద్యార్థి సంఘాలు తప్పుబట్టాయి. ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి ముఖ్యమైన భాగాలను తొలగించి విద్యారంగానికి మతం రంగు పూస్తున్నారని ఆరోపించాయి. ఈ మేరకు ఈ విద్యార్థి సంఘాలు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. " విద్యారంగం విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి గతంలో ఎన్నడూ లేని విధంగా మరింత స్పష్టంగా ఉన్నది. ప్రభుత్వ విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాజ్యాంగ దృష్టికి ప్రాథమికంగా విరుద్ధంగా ఉండే మత విధ్వంసక పథకంతో భర్తీ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నది. దేశం పేరు ఇండియాను పుస్తకాల నుంచి తొలగించే ప్రయత్నాన్ని బీజేపీ ఇప్పటికే మొదలు పెట్టింది" అని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయనీ, అలాగే, బీజేపీ ప్రభుత్వాన్ని నియంత్రించే ప్రపంచంలోనే అతిపెద్ద ఫాసిస్టు సంస్థ ఏర్పడి 2025 నాటికి వందేండ్లు పూర్తి చేసుకుంటున్నదని ఆరెస్సెస్‌ను పరోక్షంగా ఉటంకిస్తూ వెల్లడించాయి.

'విద్యార్థులకు తెలిసేలా ప్రచారం'

ఎన్‌ఈపీ ప్రేరిత ఫీజుల పెంపుపై తాము దేశవ్యాప్తంగా త్వరలోనే ప్రచారాన్ని నిర్వహించి విద్యార్థులకు తెలియబరుస్తామని ఎస్ఎఫ్ఐ జనరల్ సెక్రెటరీ మయూఖ్ బిశ్వాస్ అన్నారు. క్యాంపస్‌లలో కాషాయీకరణను సహించబోమని స్పష్టం చేశారు. ఎన్‌ఈపీ దేశ సమగ్రత, సహకార సమాఖ్య విధానాన్ని వ్యతిరేకమని డీఎంకే విద్యార్థి విభాగం హెడ్ సివిఎంపి ఎఝిలరసన్ ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రయివేటీకరణ దారుణంగా పెరిగిపోతున్నదని సీఆర్జేడీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక భారతి ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో యూనివర్సిటీలలో ఫీజులు పెరిగాయనీ, జేఎన్‌యూ వంటి క్యాంపస్‌లలో పోరాటాలు జరిగాయన్నారు.విద్య కేంద్రీకరణ, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు భారీ ప్రచారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయని భారతి ఆరోపించాం

నేనెందుకు కబ్జాలు చేస్తా?

- నాకే ఏడెనిమిది వందల ఎకరాల భూముంది
- కేసీఆర్ అంటే విశ్వాసం...బీఆర్ఎస్ అంటే భరోసా
- అధికారంలోకి మళ్లీ మా ప్రభుత్వమే
- కాళేశ్వరంపై కమిటీ రిపోర్టు..ఎలక్షన్స్ స్టంట్ : ప్రెస్‌క్లబ్ మీట్ ది ప్రెస్‌లో మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నేనెందుకు కబ్జాలు చేస్తా? నాకే ఏడెనిమిది వందల ఎకరాల భూముంది. కష్టపడి సంపాదించున్న. తెలంగాణలో జరిగిన అభివృద్ధితో నా ఆస్తుల విలువ అమాంతం పెరిగింది. కబ్జా చేసినట్టు నిరూపించండి. అది నిజమైతే నేనే దగ్గరుండి రిజిస్ట్రేషన్ చేయిస్తా. ఎవరిష్టమొచ్చినట్టు వారు మాట్లాతారు. దారిన పోయే దానయ్య చేసే ఆరోపణలు పట్టించుకోను' అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. 'కిషన్‌రెడ్డి లేఖ రాశారంట..డ్యామ్ స్టేఫీ వాళ్లు వచ్చి కాళేశ్వరం అడుగుకుపోయిరంట...డ్యామ్ పనికిరాదని నివేదిక ఇచ్చిరంట..ఒక్కరోజులో ఇదంతా సాధ్యమా? బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి కాళేశ్వరంపై కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఇదంతా ఎన్నికల స్టంట్' అని విమర్శించారు. కేసీఆర్ అంటే విశ్వాసమనీ, బీఆర్ఎస్ అంటే భరోసా అని చెప్పారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని నొక్కి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదనీ, అన్నింటిలోనూ నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. 56 ఏండ్లు పాలించిన కాంగ్రెసోళ్లు కరెంటు ఇచ్చే అవకాశమున్నా ఇవ్వలేకపోయారనీ, సరిపోను నీళ్లున్నా ప్రజలకు అందించలేకపోయారని విమర్శించారు. వాళ్లకు పరిపాలించ చేత కాలేదన్నారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కుని సీట్లు అమ్ముకుంటున్నాడని కాంగ్రెస్ నేతలే ఆరోపిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఆలూలేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా కాంగ్రెసోళ్లు అప్పుడే తాము గెలిచి ఎమ్మెల్యేలు అయినట్టు భ్రమించి మంత్రి పదవుల కోసం కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిందని జబ్బలు సరుసుకుంటే సరిపోదన్నారు. దేశమంతటా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తూ వస్తోందన్నారు. ప్రాంతీయ పార్టీలున్న చోట్ల బీజేపీ పప్పులు ఉండకట్లేదన్నారు. పాలనలో ప్రజలపై భారాలు మోపే విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని విమర్శించారు. మోడీ పాలన మస్తు ఫిరమైపోయిందనీ, ధరలు పెంచుకుంటూ పోతే పేదలు ఎట్లా బతుకుతారని ప్రశ్నించారు. రాష్ట్ర సంపద పెంచుడు...పేదలకు పంచుడు ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాకనే మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. తాను విద్యాసంస్థలు, యూనివర్సిటీ పెట్టి దేశంలోనే ఎక్కడా లేని విధంగా 220 కోర్సుల్లో విద్య అందిస్తున్న ఘనత తనదన్నారు. 40వేలకు పైగా విద్యార్థులు తమ కళాశాల్లో ఇంజినీరింగ్ విద్య అభ్యసిస్తున్నారని చెప్పారు. తనకే డబ్బులు ఫుల్‌గా ఉన్నాయనీ, వేరేవాళ్ల ఆస్తులను కబ్జా చేయాల్సిన అవసరం తనకు లేదని కొట్టిపడేశారు. జవహర్‌నగర్‌లో 40 వేల మంది పేదలకు ఇండ్ల స్థలాల సమస్యను క్లియర్ చేసిన ఘనత తనదన్నారు. డంపింగ్ యార్డుతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తట్టుకోలేక కేటీఆర్ వెంట పడి అక్కడ చెత్త ద్వారా విద్యుత్ తయారు చేసే ప్లాంట్ పెట్టించామన్నారు. 300 మంది కాదు..ఎంత మంది అయినా సరే తనపై పోటీ చేసే హక్కుందనీ, ప్రజలు తననే ఆశీర్వదిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాలనాయుడు, రవికాంత్‌రెడ్డి, గోపరాజు, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ నివేదికలో తొందరపాటు అంశాలున్నాయి

- ఎన్‌డీఎస్‌ఎ కు రజత్ కుమార్ లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేవనెత్తిన అంశాలు, ఆరోపణలపై తగిన వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నివేదికకు సంబంధించి వివరణ ఇస్తూ నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మెన్‌కు లేఖ రాశారు. "నివేదికలో చాలా వరకు సంబంధం లేని అంశాలున్నాయి. వాస్తవాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్ర అథారిటీ ఇచ్చిన వివరాలను పూర్తిగా పరిశీలించలేదు. నివేదికలో తొందరపాటు అంశాలున్నాయి. విచారణ పూర్తికాకుండా కుంగుబాటుకు సరైన కారణాలు నిర్ధారించలేం. ప్రస్తుత స్థితిలో కేంద్ర అథారిటీతో అంగీకరించలేం. క్వాలిటీ కంట్రోల్ సరిగా లేదన్న అభిప్రాయంతో ఏకీభవించలేం" అని రజత్ కుమార్ లేఖలో పేర్కొన్నారు.

కుంగిన ఆనకట్టను పరిశీలించిన అనంతరం జాతీయ అథారిటీ ఇచ్చిన నివేదికపై నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈఎన్సీలు, ఇంజినీర్లతో సమావేశమైన ఆయన నివేదికలోని అంశాలపై చర్చించారు. అనంతరం అథారిటీ చైర్మన్కు లేఖ ద్వారా వివరణ ఇచ్చారు.

మేం సిద్ధం: ఎల్ అండ్ టీ

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలకు లోబడే మేడిగడ్డ ఆనకట్టను నిర్మించామని, ఏడో బ్లాక్ దెబ్బతిన్న కొంత భాగాన్ని పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉన్నామని లార్సెన్ అండ్ టుబ్రో సంస్థ ప్రకటించింది. ఆనకట్ట పునరుద్ధరణ పనులకు సంబంధించి ఆ సంస్థ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఆనకట్ట నిర్మించి 2019లో అప్పగించినట్టు పేర్కొంది. మేడిగడ్డ ఆనకట్ట ఐదు సార్లు వరద సీజన్లను ఎదుర్కొందని తెలిపింది. మేడిగడ్డ అంశం ప్రస్తుతం సంబంధిత అధికార వర్గాల పరిశీలన, విచారణ, చర్చల్లో ఉందని ఎల్అండ్ వివరించింది. తదుపరి కార్యాచరణపై అధికారులు నిర్ణయానికి వచ్చిన వెంటనే దెబ్బతిన్న భాగాన్ని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

ఈనెల 7న 'హనుమంతుడు అందరివాడే' బుక్ రిలీజ్

- కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నా 50 ఏండ్ల రాజకీయ అనుభవాన్ని కూర్చి 'హనుమంతుడు అందరివాడే' పేరుతో నా జీవిత చరిత్ర పుస్తకాన్ని రాస్తున్నట్టు మాజీ ఎంపీ వి హనుమంతరావు వెల్లడించారు. విద్యార్థి, యూత్ కాంగ్రెస్, పీసీసీ అధ్యక్షులుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రిగా నా అనుభావాలను పొందుపరిచినట్టు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వచ్చే తరం వారికి తెలియాలంటూ బుక్ రాస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహన్, కర్నాటక మంత్రి బొసురాజు, దీపాదాస్ మున్షి హాజరు కానున్నారు.

వైఖరి మార్చుకోకుంటేబీజేపీని భూస్థాపితం చేస్తాం

- తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీలను వర్గీకరించే అంశంపై బీజేపీ వైఖరి మార్చుకోకుంటే ఆ పార్టీని రాష్ట్రంలో భూస్థాపితం చేస్తామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ హెచ్చరించింది. శనివారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో జేఏసీ చైర్మెన్ చెరుకు రాంచందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆ సమావేశాన్ని ఉద్దేశించి రాంచందర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇల్లును, బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామనీ, ప్రధాని మోడీని అడ్డుకుంటామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలుకాదని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. కిషన్ రెడ్డి, మోడీలు మాలల, రాజ్యాంగ వ్యతిరేకులని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలల పంతం - బీజేపీ అంతం అనే నినాదంతో ఆ పార్టీని ఓడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ నల్లాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

అమెజాన్ ఉద్యోగుల భారీ సమ్మె

- ఒక్క పౌండ్ వేతనం పెంపుపై ఆందోళన



లండన్ : దిగ్గజ రిటైల్ కంపెనీ అమెజాన్‌కు ఉద్యోగ, కార్మికులు సెగ చూపిస్తున్నారు. బ్లాక్ ఫ్రైడే పేరుతో సమ్మె చేపడుతున్నట్టు హెచ్చరించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన కంపెనీ తమ ఉద్యోగులకు కేవలం ఒక్క పౌండ్ మాత్రమే వేతనం పెంచడంతో యాజమాన్యంపై ఆ వర్గాల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలోనే బ్రిటన్‌లో వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు సమ్మె చేయనున్నట్లు అమెజాన్ ఉద్యోగులు తెలిపారు. నవంబర్ 24న బ్లాక్ ఫ్రైడే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు రోజుల పాటు వాక్ అవుట్ నిరసన చేపట్టారు. ఒక్క పౌండ్ వేతనం పెంపును నిరసిస్తూ కొవెర్టీ వేర్‌హౌజ్ వద్ద 1000 మంది పైగా కార్మికులు ఆందోళన చేయడానికి సిద్ధం అవుతున్నారు.

ప్రస్తుతం పది గంటల పని విధానంతో గంటకు 11.80 పౌండ్లు మాత్రమే చెల్లిస్తుందని.. ఇది తమ జీవన వ్యయాలకు సరిపోవడం లేదని జీఎంబి ఆర్గనైజర్ రాచెల్ ఫాగన్ పేర్కొన్నారు. ఒక్క పెద్ద కార్పొరేషన్‌లో కార్మికులకు అతి తక్కువ చెల్లింపులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొవెంట్రిలోని తమ సమ్మె బ్రిటన్‌లోని మొత్తం లాజిస్టిక్‌ను ప్రభావితం చేయనుందని ఆమె తెలిపారు. అమెజాన్ తన వేతన పెంపు ప్రాధాన్యతల్లో మార్పులు చేయాలని రాచెల్ డిమాండ్ చేశారు.

అంచనాలు మించిన ఎస్‌బీఐ..



- క్యూ2లో రూ.14,330 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్కెట్ నిపుణుల అంచనాలు మించి ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఎస్‌బిఐ నికర లాభాలు 8 శాతం వృద్థితో రూ.14,330 కోట్లుగా నమోదయ్యాయి. రూ.14,220 కోట్ల మేర లాభాలు ఆర్జించే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు తొలుత అంచనా వేశారు. కాగా.. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,265 కోట్ల లాభాలు సాధించింది. క్రితం క్యూ2లో ఎస్‌బిఐ నికర వడ్డీపై ఆదాయం (ఎన్ఐఐ) 12.3 శాతం పెరిగి రూ.39,500 కోట్లుగా చోటు చేసుకుంది. రుణాల జారీలో 12.39 శాతం వృద్ధి నమోదయ్యింది. విదేశీ కార్యాలయాల రుణాలు రూ.5 లక్షల కోట్ల మార్క్‌ను చేరాయి. మొత్తం బ్యాంక్ డిపాజిట్లలో 11.91 శాతం వృద్ధి చోటు చేసుకుందని ఆ బ్యాంక్ తెలిపింది.

గడిచిన సెప్టెంబర్ త్రైమాసికం ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.55 శాతానికి తగ్గాయి. 2022 ఇదే సెప్టెంబర్ నాటికి 3.52 జిఎన్‌పిఎలు ఉన్నాయి. క్రితం క్యూ2 ముగింపు నాటికి ఎస్‌బీఐ నికర ఎన్‌పిఎలు ఏకంగా 0.64 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే కాలానికి 0.80 శాతంగా ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 11.91 శాతం పెరిగి రూ.46.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

బిఒబి లాభాల్లో 28శాతం వృద్ధి

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28.4 శాతం వృద్ధితో రూ.4,253 కోట్ల నికర లాభాలు సాధించింది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ)6.5 శాతం పెరిగి రూ.10,831 కోట్లుగా చోటు చేసుకున్నట్లు పేర్కొంది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.1,826 కోట్లుగా ఉన్న వడ్డీయేతర ఆదాయం.. గడిచిన క్యూ2లో ఏకంగా రూ.4,171 కోట్లుగా నమోదయ్యింది.

క్రోమ్‌లో దీపావళి ఆఫర్లు

హైదరాబాద్ : దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తున్నట్లు టాటా గ్రూపునకు చెందిన క్రోమ్ తెలిపింది. 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' క్యాంపెయిన్‌లో తమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, గృహోపకరణాలు, స్మార్ట్‌ఫోన్లు, ఇతర విభాగాల ఉత్పత్తులపై పలు ఆకర్షణీయ ఆఫర్లను అందిస్తున్నామని పేర్కొంది. తగ్గింపు ధరలు నవంబర్ 15 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో అపోలో జట్టు

చెన్నయ్ : అడ్వాన్స్ పెడియాట్రిక్ కేర్‌లో విజ్ఞానాన్ని పంచుకోవడానికి అమెరికా కేంద్రంగా పని చేస్తున్న బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో జట్టు కట్టినట్లు అపోలో హాస్పిటల్స్ వెల్లడించింది. ఇందుకోసం పెడిసింక్ 2023 కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొంది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో పెడియాట్రీషన్లకు సబ్ స్పెషాలిటీస్‌పై మరింత అవగాహన పెంచినట్లు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సనీతా రెడ్డి పేర్కొన్నారు.

నగరంలో లెక్కో కుచీనా షోరూం ఏర్పాటు

హైదరాబాద్ : ఇటాలియన్ ప్రేరేపిత మాడ్యులర్ కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌లకు చెందిన లెక్కో కుచీనా హైదరాబాద్‌లోని నాగోల్‌లో కొత్త షోరూంను తెరిచింది. దాదాపు 2000 చదరపు అడుగుల్లో దీన్ని ఏర్పాటు చేసింది. నాణ్యత విషయంలో రాజీ పడకుండా, అత్యంత సున్నితమైన డిజైన్‌లను అందరికీ అందుబాటులో ఉంచాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నామని లెక్కో కుచీనా బిజినెస్ హెడ్ త్రిశూల్ డెవంగ, స్టోర్ పార్టనర్ రామ్ మోహన్ రావు పేర్కొన్నారు. తమ ఉత్పత్తులకు జర్మన్ ఇంజనీరింగ్ నాణ్యత హామీ ఇస్తున్నామన్నారు 2025 నాటికి దేశ వ్యాప్తంగా విస్తరించాలని నిర్దేశించుకున్నామన్నారు.

రెకిట్ నుంచి ఎసిడిటి తగ్గించే సిరప్

హైదరాబాద్ : ఎసిడిటి, గుండెల్లో మంటను తగ్గించడంలో సహాయపడే గావిస్కాన్ డబుల్ యాక్షన్ సిరప్‌ను ఆవిష్కరించినట్లు రెకిట్ తెలిపింది. ఆరోగ్యం, పోషకాహారం ఉత్పత్తుల కంపెనీ రెకిట్ ఈ కొత్త సిరప్‌ను తెలంగాణ మార్కెట్లోకి విడుదల చేసినట్లు శనివారం వెల్లడించింది. కడుపులో మంట వంటి లక్షణాలను గుర్తించడం చాలా కీలకం, ఛాతీలో అసౌకర్యాన్ని తగ్గించడానికి గావిస్కాన్ ఉపయోగపడుతుందని ఆ సంస్థ తెలిపింది.

బీఆర్ఎస్‌లో చేరిన రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీజేపీ నుంచి వరంగల్ ఈస్ట్ టిక్కెట్ ఆశించి భంగపడి, ఆపార్టీకి రాజీనామా చేసిన రాకేష్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన్ని మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వాదానికి రూపురేఖను ఇచ్చిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. గొప్ప విజన్‌తో ఐటీ రంగాన్ని మంత్రి కేటీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారనీ, భవిష్యత్ తెలంగాణ నిర్మాత ఆయనేనని చెప్పారు. మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన సయ్యద్ ఇబ్రహీం

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ నేత సయ్యద్ ఇబ్రహీం శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కే తారకరామారావు గులాబీ కండువా కప్పి ఆయన్ని పార్టీలోకి ఆహ్వానించారు. తిరిగి సొంతగూటికి చేరినట్టు ఈ సందర్భంగా ఇబ్రహీం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విజయం కోసం తాను పనిచేస్తానని చెప్పారు.